THE LARGEST CIRCULATED TELUGU DAILY FROM THE CAPITAL

గోలకొండ పత్రిక

Estd. 1926 102088 సంపాదకుడు ఎస్. నరోత్తమరెడ్డి, ఎం. ఏ. Regd. No. H 92

గోలకొండ పత్రిక చందా రేట్లు

సంవత్సరానికి	రు. 27-00
అర సంవత్సరానికి	14-00
మూడు నెలలకు	7-00
విదేశాలకు	[illegible] పైసలు
ఆదివారం సంచిక	[illegible] పైసలు
మూడు నెలలకు [illegible]	[illegible]

సంపుటం: 19 సంచిక: 110 హైదరాబాదు శనివారం 30-4-1966 4 పేజీలు 7 పైసలు

శ్రీ సాయిబాబా ప్రసన్న : శుభవార్త!

ఆంధ్ర ప్రఖ్యాత జ్యోతిష్కులు

8-5-66 వరకు హైదరాబాద్‌లో వుందురు. తదుపరి విమానంలో ఢిల్లీ వెళ్ళెదరు హోటల్ బృందావనము రూమ్ నంబరు 48, టెలిఫోన్ 44581

వీరు ఆత్మశక్తి చేత ముఖంచూచి అద్భుతముగా జ్యోతిష్యం చెప్పగలరు హస్తము, జాతకము వాయిట చూచి చెప్పుటలో పేరుగాంచియున్నారు. వీరి ప్రత్యేక దుష్ట గ్రహ సర్వవ్యాధులకు శాంతిచేయుటలో అరితేరిన నిపుణులు. వీరి ఆత్మశక్తి చేత తనచేతి నుంచి దైవ ప్రసాదం విభూది ఇవ్వటంలో సందేహం లేదు.

ఆదాయంపన్ను, ఎక్సయిజుపన్నుల్లో సంకొత్తరియాయితీలు

అనావృష్టిప్రాంతాలకు మరో 50 లక్షలు

రాష్ట్ర మంత్రి మండలి కేటాయింపు: కొరత జిల్లాలకు అదనపు నియ్యం పంపిణీ

హైదరాబాద్, ఏప్రిల్ 29

అనావృష్టి పాలయిన ప్రాంతాల ప్రజలకు సహాయంగా మునుపు కేటాయించిన 1కోటి లక్షలు కాక మరో 50 లక్షలు కేటాయిస్తూ నేడు ఆంధ్రప్రదేశ్ మంత్రి మండలి నిర్ణయించింది. మరో మూడువారాల తర్వాత పరిస్థితిని పునః పరిశీలించబడుతుంది. కొరతజిల్లాలకు నియ్యం కేటాయింపును కూడా రాష్ట్ర ప్రభుత్వం ఎక్కువ చేస్తుందని ఆ వివరాలు జిల్లాల అవసరాలనుబట్టి ఆహార మంత్రి నిర్ణయిస్తారని నేడు ముఖ్యమంత్రి వెల్లడించారు.

ఇతర జిల్లాల్లోని కొరత ప్రదేశాలకు కూడా ఇలాగే అదనముగా నియ్యం కేటాయింపు జరుగుతుందని శ్రీ బ్రహ్మానందరెడ్డి చెప్పారు.

నేటి ఉదయం మంత్రిమండలి సమావేశానంతరం శ్రీ బ్రహ్మానందరెడ్డి ప్రత్యేక విమానంలో ఉదకమండలం వెళ్ళారు. అక్కడాయన కారదిపాలుంటారు.

సహకార సంఘాలుగాని ఇతర కొనుగోలు వ్యవస్థలుగాని అర్హులైన రైతులకు లోబడి వరితోట్ల ఆహార ధాన్యాలను కొనడానికి జరుపుగా కేంద్ర ప్రభుత్వం అధికారం మరో 10 లక్షలు టన్నులకు కూడా నేడు మంత్రిమండలి నిర్ణయించింది.

నిర్బంధ మంది నంపివేయబడిన ఆంధ్ర ప్రాంతీయులకు ఆంధ్రప్రదేశ్ లో పునరావాసం కల్పించబడింది. మరి కొందరు ఇతరులకు కూడా పునరావాసము కల్పించాలని కేంద్రం కోరి ఉన్నందున ఇందుకు కేంద్రం కొంత సాయపడితే రాష్ట్ర ప్రభుత్వం సంసిద్ధమేనని నేడు మంత్రిమండలి అభిప్రాయము తెలియజేసింది.

మైనర్ రేవుల విధులను రాష్ట్ర సమీకృత విధిలో కలిపివేయడానికి అనుగుణంగా చట్టాల సవరణలను గురించి కూడా మంత్రిమండలి పరిశీలించింది.

నాగార్జునసాగర్ ప్రాజెక్టు వల్ల ముంపుపాలయ్యే ప్రాంతాల వారి పునరావాసానికి నల్గొండ జిల్లాలో కొయిలకాల ఆటవీభూమిని రిజర్వు చేయడానికి నిర్ణయం గైకొన్నారు

నేడు ఉపకులాలను కొయ్యల్లు కులాల జాబితాలోను మరో తొమ్మిది కులాలను కొయ్యల్లు కులాలలోను చేర్చాలని కేంద్రానికి నేడు రాష్ట్ర మంత్రి మండలి సిఫార్సు చేసింది.

×

శాసనమండలి ద్వైవార్షిక ఎన్నిక

శ్రీమతి కొత్తసుబ్బమ్మ, శ్రీ చంగలరెడ్డి అభ్యర్థులుగా ఎన్నిక

హైదరాబాద్, ఏప్రిల్ 29

చిత్తూరు, కడప స్థానిక సంస్థల నియోజక వర్గాలనుండి రాష్ట్రశాసన సభకు జరుగవలసిన ద్వైవార్షిక ఎన్నికలో పోటీచేయడానికి శ్రీమతి కొత్తసుబ్బమ్మ, శ్రీ ఎ. చంగలరెడ్డి అభ్యర్థులుగా నిర్ధారి పబడినట్లు ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి తెలిపారు.

ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడితో సంప్రదించి ప్రదేశ్ ఎన్నికల సంఘం పిలుపునిచ్చిన 8మంది నుండి ఇరువురిని ఎన్నికచేసే అధికారం ముఖ్యమంత్రికి ఇవ్వబడింది.

--

కోరమాండల్ సంస్థనిర్మాణంలో ఉన్న కార్మికుల సమ్మె

విశాఖపట్నం, ఏప్రిల్ 29

విశాఖపట్నంలో కోరమాండల్ ఫెర్టిలైజర్స్ ఫ్యాక్టరీ నిర్మాణంలో పాల్గొంటున్న మొత్తం 4700 మంది కార్మికులు నిన్నటినుండి సమ్మెచేస్తున్నారు. 27 వ తేదీన కంపెనీవారు 22 మంది మేస్త్రీలను, 18 పెయింటరులను రిటెంచి చేసినందున ఈ సమ్మె జరుగుతున్నది.

ప్రధాని లోకసభ నుండే ఎన్నిక కావాలి

శ్రీ కామత్ ప్రతిపాదించిన బిల్లుపై ఆసంపూర్తి చర్చ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 29

రాజ్యసభ సభ్యునికన్న లోకసభా సభ్యుడే ప్రధాని పదవిలో ఉండడము మంచిదయినప్పటికీ రాజ్యసభసభ్యులు ప్రధానిత్వానికి అనర్హులని తీర్మానించడము సబబుకాదని నేడు హోం వ్యవహారాల మంత్రి శ్రీ చైతన్యులాల్ హాతీ పి ఎస్.పి సభ్యుడు శ్రీ హెచ్. వి. కామత్ ప్రతిపాదించిన రాజ్యాంగ సవరణ బిల్లుపై చర్చ సందర్భముగా అన్నారు.

ప్రధాని లోకసభా సభ్యులై ఉండాలని మంత్రివర్గంలో రాజ్యసభ వారు నాల్గోవంతుకన్న ఎక్కువ సంఖ్యలో ఉండరాదని శ్రీ కామత్ బిల్లులోఉంది. రాష్ట్రాలకు కూడా ఈ సూత్రమే వర్తించాలని ఆయన కోరారు ఈబిల్లు అంగీకారం కాంగ్రెసువారు, ప్రతిపక్షాల వారు కూడా ఆమోదం కలపరిచారు. అయితే ప్రస్తుత ప్రధాని రాజ్యసభ సభ్యులు కాబట్టి ఈ అంశానికి ఈ బిల్లు విమర్శనంచేదనమలోరాదన్నారు.

కోరలేనందున లోకసభ వాయిదా పడడంవల్ల ఈ బిల్లుపై చర్చ నేడు ముగియలేదు.

....

1968లో ఇండోనీషియా ఎన్నికలు

జకార్తా, ఏప్రిల్ 29

ఇండోనీషియాలో జనరల్ సుహార్తో ఆధ్వర్యాన ఏర్పడిన నూతన పాలక మండలి 1968లో తొలిసారిగా ఇండోనీషియా దేశమందు ఎన్నికలు జరిపించాలని నిర్ణయించింది

అగ్నిపర్వతం పేర్చిలి 150 మంది గల్లంతు

తూర్పు జావాలో మూడు దినాల క్రితం పేలిన అగ్ని పర్వతము లావా ప్రవాహంవల్ల 50 మంది చనిపోయారని, 100 మంది కనిపించడంలేదని అంటారా వార్తా సంస్థ తెలిపింది.

మామూలు పౌరునిచే నిరాక్షేపణీయంగా వినోదం పన్ను చెల్లింపు

ఇప్పటికే 11న్నర లక్షలు నగరంలో వసూలైనట్లు ఆర్థిక మంత్రి వెల్లడి

(మా. వి)

హైదరాబాదు, ఏప్రిల్ 29

హైదరాబాదు నగరంలో వసూలవుతున్న వినోదపు పన్ను ఈ సంవత్సరం మొదటి ఆరునెలలో దాదాపు 11న్నర లక్షలు ఉండగలదట. వినోదపు పన్ను పెంచక పూర్వం నగరంలో వసూలు ఏడాదికి 12 లక్షలుండేది.

వినోదపు పన్ను పెంచినందుకు ఫిలిం డిస్ట్రిబ్యూటింగ్ విభాగంవారు ఫిలిం వాణిజ్యమండలివారు పరిశ్రమ ఆదాయాలు తెల్పితిటాయని అందోళన పడ్డారుగాని సాధారణ పౌరుడు తన వినోదంకోసం పన్నును నిరాక్షేపణీయంగా చెల్లిస్తూ ఎవరికీ నష్టంరాకుండా చేస్తూనే ఉన్నాడని రాష్ట్రాల్రక మంత్రి డా॥ ఎం చెన్నారెడ్డి ఈ సాయంత్రం రిట్టులో జరిగిన ఒక సమావేశంలో ప్రస్తావించారు.

"గైడు" చిత్ర దర్శకుడు శ్రీ విజయానంద్ గౌరవార్థం శ్రీ కాలాశీ విక్టర్స్ జరిపిన ఆల్పాహార విందుకు డా॥ చెన్నారెడ్డి అధ్యక్షత వహించారు.

[illegible] స్వాధీనం

కలకత్తా, ఏప్రిల్ 29

గ్యాలియర్‌లో నేటి 15 వరకు ఆలిఇండియా హిందూ [illegible] పర్యవేక్షణలు జరుగుతాయి. ఉపన్యాసాలు విద్యనారాయణ శాస్త్రి అధ్యక్షత వహిస్తారు.

కేంద్రబడ్జెటు లోటు 32.75 కోట్లకు పెరుగుదల

కేంద్రార్థికమంత్రి శ్రీ శచీంద్రచౌదరిచే లోకసభలో ఫైనాన్స్ బిల్లు ప్రతిపాదన

న్యూఢిల్లీ, ఏప్రిల్ 29

ఆదాయపు పన్ను వర్తించని వ్యక్తిగతాదాయాల పరిమితిని మరో 100 హెచ్చిస్తూ నేడు లోకసభలో కొత్తబడ్జెటుకు సంబంధించిన ఫైనాన్స్ బిల్లును ప్రవేశపెట్టినప్పుడు కేంద్రార్థికమంత్రి శ్రీ శచీంద్రచౌదరి ప్రకటించారు. నేడు బడ్జెట్ ప్రతిపాదనలలో కావించబడిన కొన్ని మార్పులవల్ల బడ్జెటులోటు 1కోట్లకుండి 32,75 కోట్లకు పెరిగింది

హిందూ అవిభక్త కుటుంబమైతే మొత్తం ఆదాయం 7 వేలు దాటితే గాని పన్నుకట్టవక్కరలేదు. వ్యక్తిగతముగా నయితే 4 వేలు మించినప్పుడే ఆదాయం పన్ను వర్తిస్తుంది.

వార్షిక డిపాజిట్ పథకంలోకొంత సౌకర్యం కల్పించబడింది మునుపు ఈ డిపాజిట్లు కర్ణి తరతేదీకి జరుపాల్సి ఉండేది. ఇకనిత్ ప్రతిపాదన ప్రకారము విడుదలకాలేత తమ ఇష్టంవచ్చినప్పుడు డిపాజిట్ చేయవచ్చు.

ఎండోమెంటు లీమా పాలసీపైకట్టే ప్రీమియంకు పన్నువర్తించకుండా ఆదాయపన్ను చట్టంలోమార్పు తేవడం [illegible] శ్రీ [illegible] తెలిపారు.

[redacted]

పూర్తిగా రద్దుచేయబడింది. చక్కెరపైన, మిల్లుపస్త్రాలపైనగల ఎక్సయిజు పన్నుల్లో మార్పులు ప్రతిపాదించబడ లేదు మూలపస్త్రాలు, పేపర్ లోర్డు పరిశ్రమలపట్ల సౌలభ్యంగా ఎక్సయిజుపన్ను రియాయతీ కొంత పెరకటించారు. ఈరకంగా ఎక్సయిజు మంత్రాల రియాయతీలవల్ల సుమారు 2 కోట్లు ఆదాయము తగ్గుతుంది రసాయన ఎరువుల తయారీ వ్యయం అధికం కాకుండా ఉండేందుకు దిగుమతిచేసుకొనే గంధకముపై రెగ్యులేటరీ కస్టమ్స్ సుంకము తొలగించబడింది.

పన్నిహిత నిర్వహణాల కంపెనీలు పారిశ్రామిక రంగంలో వ్యవహరిస్తున్నప్పుడు వాటిపై ఉండే పన్ను రేటు 65శాతం నుండి 60 శాతానికి తగ్గిస్తూ కేంద్రార్థికమంత్రి నిల్లడించారు.

[illegible] ప్రతిపాదనలు పూర్తిగా ఉన్నవి [illegible] అమలు [illegible] ద్వారా చేసేత పరిశ్రమకు సౌకర్యం కల్పించ బడింది. అంటే 22-28 వంపు నూలువిత్తుల మీద పన్నుఉండదు, 29-38 నవంబరు విత్తుల పై లీ గాముకు 6 పైసలు పన్నుఉంటుంది. 50నుండి 800 కడుళ్ళుగల విస్తృత మరమొగ్గాల యూనిట్లనుండి ఉత్పత్తి అయ్యే ముతకవస్త్రాలు మీ డియం వస్త్రాలపై కూడా కొంత పన్ను తగ్గింపు ఉద్దేశించ బడింది.

నాగనాయకులతో చర్చలు కొనసాగాలి

కేవలం రాజకీయ పరిష్కారానికే ప్రభుత్వం కట్టుబడాలని శ్రీ జయప్రకాశ్

కలకత్తా, ఏప్రిల్ 29

దురదృష్టవశాయా పెట్టుబో కుండా నాగరహస్య నాయకులతో సమాలోచనలు కొనసాగించాల్సిందేనని సర్వోదయ నాయకుడు శ్రీ జయప్రకాశ్ నారాయణ నేడు విలేకరులతో అన్నారు. ఒకవేళ ఈ సమాలోచనలు విఫలమైతే ప్రాంతీయ రాజకీయ సమస్యపై ఏకాంత శాంతిగాని ఇతర సల్పి సమస్యలపై కాదని ఆయన అన్నారు.

కాబట్టి ఈ సారి చర్చల్లో భారత ప్రభుత్వం నాగభూమి రాజకీయ పరిష్కారం పట్ల శ్రద్ధవహించాలే గాని యుద్ధవిరమణ వ్యవహారాలు, విధ్వంసాండలపై దృష్టి మళ్ళించరాదని శ్రీ జయప్రకాశ్ సూచించారు.

భారత రక్షణ నిబంధనల్ని భారత ప్రభుత్వం కొనసాగించడం ప్రజాస్వామికంగా బాధ్యతారహిత చర్య అని కూడా శ్రీ జయప్రకాశ్ వ్యాఖ్యానించారు. పార్లమెంటుచర్చలు, వ్యాయవేత్తల అభిప్రాయాలు గమనిస్తే మనకు లభించిన హోంమంత్రి ఎక్కువ భయాందోళనలున్న వ్యక్తి అని అనిపిస్తున్నదని శ్రీ జయప్రకాశ్ అన్నారు.

....

సుందుపల్లిలో అగ్ని ప్రమాదం

127ఇళ్లుదగ్ధంకాగా 2 లక్షలు నష్టం

హైదరాబాదు, ఏప్రిల్ 29

గత సోమవారంనాడు కడపజిల్లా సుందుపల్లి గ్రామంలో జరిగిన అగ్ని ప్రమాదంలో 127 గృహాలు దగ్ధమయ్యాయి; 77 కుటుంబాలు నిరాశ్రయమయ్యాయి మొత్తం 2 లక్షలు నష్టమైనట్లు అంచనా వేశారు ఒక పిల్లవాడు దీంట్లో ఆడుకొంటుండగా అది దొర్లి ఇల్లంటుగోడ తో ఈఅగ్ని ప్రమాదం సంభవించింది

సోవియట్ దేశంలో శతవృద్ధుల గ్రామం

తాష్కెంటు, ఏప్రిల్ 29 (టాస్)

తామా అనే ఒక ఉజ్బెక్ గ్రామంలో అనేక మంది శతవృద్ధులున్నారు. వారిలో చాలామంది యిప్పటికీ పనులు చేస్తున్నారు. ఉదాహరణకు, గెల్దా యాకుబోవ్ అనువతకి 86 సంవత్సరాలునిండినా పశుపాలాల్లో పనిచేస్తూ వుంటాడు. యువకులుగూడా ఆయనతో పోటీపడలేరు.

ఎక్కయినసంవత్సరాల జనమస్వక్ అర్యబోవ్ సమిష్టివ్యవసాయ క్షేత్రములో పనిచేస్తున్నాడు. ఇప్పటికీ ఆతడు తన పనిని మానడు: అర వైమంది శతవృద్ధులు ఖారెజమ్ అనే గ్రామంలో వున్నారు. వారంతా మొదట్లో తామా గ్రామానికి చెందిన వారే.

....

అంచగొండి డిప్యూటీ తాసిల్దార్ అరెస్టు

హైదరాబాద్, ఏప్రిల్ 29

అహారధాన్యాలను కొంపోతున్న ఒక లారీని ఆటకాయించకుండా ప్రయాణం కొనసాగనీయడానికి గాను రు 125లు లంచం పుచ్చుకుంటుండగా డిప్యూటీ తాసిల్దార్ ఖాజాపీరన్ [illegible] పట్టుకోబడినట్లు [illegible] తెలిపారు.

[illegible] పర్యంధించారు

జనవరిమాసం జిల్లా [illegible] గస్తీ కేంద్రంవద్ద ఈసంఘటన జరిగింది.

లారీలో 80 బస్తాల జొన్నలు రవాణా అవుతున్నాయి.

అవాంతర స్థితి రద్దు

డివాండుకు ఓటుమి

దేశ భద్రతకు ప్రమాదం తప్పిన మరుక్షణం రద్దుచేస్తామని హోం మంత్రి పునః ప్రకటన

న్యూఢిల్లీ, ఏప్రిల్ 29

దేశాన్ని ఈవాడు ఎదుర్కొంటున్న ప్రమాదాలన్నీ తొలగి దేశప్రతిష్ఠ సమగ్రతకు ముప్పులేదనుకొన్న మరుక్షణం అవాంతరస్థితి రద్దుకావించబడుతుందని నేడు హోంమంత్రి శ్రీ నందా లోకసభలో స్పష్టంచేశారు. శ్రీ నందా ప్రకటన అనంతరము హోం శాఖ డిమాండ్లు ఆమోదింపబడ్డాయి.

రెండు దినాల చర్చకు శ్రీ నందా క్లుప్తంగా జవాబిచ్చారు హోంశాఖ వద్దులచర్చకు కేటాయించిన సమయం ముగిసి ఇతరశాఖల వద్దులుచేపట్టవలసిన అవసరంఉన్నందున శ్రీ నందా నేడు తమ ప్రసంగాన్ని పూర్తిగా వినిపించలేకపోయారు. ఆయన ప్రసంగపాఠం ప్రతి లోకసభలో పరిశీలనకు పెట్టబడింది.

దేశంలో తలెత్తే ఎటువంటి మతపాకీకతగాని-అది హిందూమతపాకీకతే కావచ్చు. ముస్లిం మతోన్మాదమే కావచ్చు- మొత్తంమీద జాతీయ విరుద్ధశక్తులనే అమకట్టబడుతుందని శ్రీ నందా ప్రకటించారు. [illegible] పాకిస్థాన్ వెల్ల [illegible]

రాజ్యాంగంలో [illegible] కలిగిన [illegible] ప్రజాస్వామ్య [illegible] పాటిస్తున్న [illegible] శ్రీ నందా అలవరిచారు. మతవిరహిత భారతదేశ ముగా అభివర్ణించారు. ఇటువంటి నిర్ణయము ప్రకారం రక్షణ నిబంధనల పరిధిని పదోవంతు ప్రాంతాలకే పరిమితమవుతున్నదని అందువా జాతీయ భద్రతకు ప్రమాదం వాటిల్లినేపే రక్షణ నిబంధనలు అమలుజరుగుతాయనీ శ్రీ నందా వివరించారు దేశములో శాంతిభద్రతల పరిస్థితి అతి ఘోరంగా తయారైందన్న ప్రతిపక్షాల విమర్శను ఆయన నిరాకరించారు కూడా.

శ్రీ నందా ప్రసంగం అనంతరము కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ ఎ వి రావు పన్ అవాంతర స్థితిని తక్షణం తొలగించాలనిడిమాండు చేస్తూ ఓటింగ్‌కోరారు- ఓటింగ్‌లో ఈ డిమాండు 122-41ఓట్ల తేడాతో ఓడించబడింది.

ఒరిస్సాలో కాంగ్రెస్ తిరుగుబాటు వార్త పార్టీ

భువనేశ్వర్, ఏప్రిల్ 29

ఒరిస్సాలోని కాంగ్రెస్ [illegible] వారు రాష్ట్ర స్థాయిలో పార్టీని పునర్వ్యవస్థీకరించాలని పట్టు [illegible] ఎన్నికలందు పోటీ చేయ [illegible] యించుకొన్నారు.

వీటాం వివాద పక్షాలకు అసలు లక్ష్యాలేమిటి?

ఆ విషయం విస్పష్టంచేస్తే బాగుంటుందని సమితి ఉన్నత కార్యదర్శి ఉథాంట్ విజ్ఞప్తి

లండన్, ఏప్రిల్ 29

వీట్నాం యుద్ధంలో సంబంధంఉన్న వారంతా అసలు తాముసాధించదలిచిన లక్ష్యాలేమిటో విస్పష్టంగా నిర్వచించాల్సిందనిఐక్యరాజ్యసమితిఉన్నత కార్యదర్శి ఉథాంట్ నేడు లోరాండు-ఇండో చైనాకు చెందిన 1954జెనీవా ఒప్పందాల్ని అమలుపరచడానికి వీట్నాం వివాదపక్షాలన్నీ అంగీకరిస్తాయాలేదా లేదం ఒక విషయమని ఆయన అన్నారు-

ఉథాంట్ ఇక్కడ విలేకరుల గోష్ఠిలో మాట్లాడుతూ వీట్నాం శాంతి కృషికి సమితి ప్రమేయం ఏమిఉండబోదన్నారు. ఒకవేళ భద్రతా సంఘం వీట్నాంసమస్యను పరిశీలించదలచినప్పుడు రెండు పక్షాల వాదాన్ని వినవలసి ఉంటుందని అది ముఖ్యమనీ ఉథాంట్ సూచించారు. కాని ప్రస్తుత పరిస్థితుల్లో ఉత్తరవీట్నాంగాని, చైనాగాని భద్రతా సంఘముందు హోచిమిన్ వాదాన్ని వినిపిస్తాయనే ఆశ లేదన్నాడు.

భద్రతా సంఘం ముందుకువచ్చి తమ వాదన వినిపించడమంటే తమ ప్రయోజనాలకు విరుద్ధమైన శక్తులతో కూడిన ఒక న్యాయ సంఘం ముందు నేరస్థులుగా నిలుపడమేనని అభిప్రాయము చైనాకు ఉన్నదని ఉథాంట్ వివరించారు. ఐక్యరాజ్య సమితి వీట్నాం విషయంలో తోడ్పాటు కలుగజేసుకుంటే జెనీవా ఒప్పందాన్ని అమలు పరచడానికి పూనుకోవలసి వస్తుంది కాబట్టి ఉత్తరవీట్నాం అందుకు ఒప్పుకోదని కూడా ఉథాంట్ అన్నాడు. ఇకపోతే సమితి సభ్యత్వం కలిగి వీట్నాం వివాదంలో సంబంధించి ఉన్న దేశం అమెరికా ఒక్కటే. కాబట్టి సమితిలో కాకుండా ఇతరవర్గాలు ప్రకారం వీట్నాం వివాదపరిష్కారానికి కృషి జరగాలని ఉథాంట్ అభిప్రాయం వెల్లడించారు. 1954జెనీవా సమావేశంలోనే తదనంతరం చర్చలు సమితి ప్రమేయం లేకుండా సాగాలని నిర్ణయించబడినట్లు ఉథాంట్ ఉదాహరించారు.

విద్యుచ్ఛక్తి సరఫరా

హైదరాబాద్, ఏప్రిల్ 29

కరీంనగర్ జిల్లా సుల్తానాబాదు తాలూకాలోని కాటారూపూర్, రాజారూపూర్ గ్రామాలలో రు 1,68,200 అంచనా ఖర్చుతో 2 పరిశ్రమలకు, 66 వ్యవసాయ అవసరాలకు, 20 గృహావసరాలకు,20 వీధిదీపాలకు విద్యుచ్ఛక్తి సరఫరాచేసే పథకాన్ని విద్యుచ్ఛక్తిబోర్డు చీఫ్ ఇంజనీరు మంజూరు చేశారు.

మిజో దుండగీయుని పట్టివేత

షిల్లాంగ్, ఏప్రిల్ 29

మిజోకొండలజిల్లాలో పూర్తిదక్షణ దిశలో దెయూగి వద్ద భారతరక్షణదళాలకు మిజో తిరుగుబాటువార్లకు జరిగిన ఘర్షణలో ఒక మిజో దుండగీడు చంపబడినాడు. మరొకరు పట్టుబడినాడు. ఈజిల్లా మూర్పు పాకిస్తాన్ సరిహద్దులో కలదు.

హోం మంత్రిచే అగ్ని ప్రమాద బాధితుల పరామర్శ

హైదరాబాదు ఏప్రిల్ 29

మల్లికార్జున్‌లో ఈనెల 26వ తేదీ రాత్రి మహాదేవ్ ప్రసాద్ అనువానివి ఇట అగ్నిప్రమాదంజరిగి ఆతనిభార్య పుష్పాదేవి (25) ఒకటిన్నర సంవత్సరాల పిల్లవాడు మరణించారు హోంమంత్రి మీర్ హైదరిఖాన్ వెళ్ళి పరామర్శించివచ్చారు. ఈఅగ్నిప్రమాదంలో మహాదేవ్ ప్రసాద్‌కుగూడా ఒళ్ళుకాలి గాయాలు అయినవి

ఫైనాన్స్ కమీషన్ అన్యాయం చేసింది

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి ఫిర్యాదు

మద్రాసు, ఏప్రిల్ 29

కేంద్ర ప్రభుత్వ వేతనాల స్థాయికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కూడా తమ సిబ్బంది వేతనాల్ని పెంచడానికి తగిన ఆర్థిక సహాయం అందజేసేందుకు ఫైనాన్స్ కమీషన్ ఆంధ్రప్రదేశ్ పట్ల పక్షపాతంగా వ్యవహరించలేదని నేడు ముఖ్యమంత్రి శ్రీ కామరాజ్ బ్రహ్మానందరెడ్డి ఇక్కడ విలేకరులతో అన్నారు.

ఈ విషయంలో అన్నిరాజ్యాలపట్ల ఒకేరీతిన వ్యవహరించడం న్యాయమే కాని ఆ న్యాయం కలుగనందుకు తీవ్రముగా దెబ్బతిన్న ఆంధ్రప్రదేశ్ వంటి రాజ్యాలు కేంద్రపద్దతి తమకష్టనష్టాల్ని గురించి వివరించు కోవాలి చివరకు న్యాయమైన ఈ డిమాండును సాధించుకోవాలి ఉంటుంది అని శ్రీ బ్రహ్మానందరెడ్డి అన్నారు

శ్రీ బ్రహ్మానందరెడ్డి ఉదకమండలం వెళ్ళుతూ ఇక్కడ ఆగారు.

కేరళ, మైసూరు రాష్ట్రాలకు సంబంధించినంత ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము 146 వేల టన్నుల నియ్యాన్ని గత డిసెంబరు నుండి కేంద్ర వశం చేసిందని ముఖ్యమంత్రి చెప్పారు

ఆంధ్రప్రదేశ్ లో నిర్వాసితులంతో ఉన్న కమ్యూనిస్టులంతా విడుదలయ్యారని ఆయన అన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో ఈపాటి ఎన్నికలందు కాంగ్రెసు విజయముపోతే [illegible] అన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో కమ్యూనిస్టు పార్టీ [illegible] పెరుగుతున్నదన్న విషయాన్ని నిరాకరించారు.

18 వ సంయుక్త వారం
ఉత్తమ కుటుంబగాథా చిత్రం.
కల్పనాలోక్స్:
కాజల్
(తమిళమూవీ)

తా: మీనాకుమారి, రాజ్‌కుమార్, ధర్మేంద్ర, పద్మిని,
హెలెన్ & మహమూద్
దర్శకత్వం: రామ్‌మహేశ్వరి
సంగీతం: రవి
లిబర్టీ-హైదరాబాద్
ఆటలు: 3-00 6-15, 9-30
మరియు రీగల్ లక్ష్మి
బారంగాబాద్ గుల్బర్గా
సారదా-వాంకిడి
ధనలక్ష్మి పిక్చర్స్ ద్వారా రిలీజ్

9వ సంయుక్త వారం
ఉత్తమ వినోదాన్నిచ్చే చిత్రం.
శ్రీదేవి ప్రొడక్షన్స్:
పరమానందయ్య శిష్యులు
(తెలుగు)

దర్శకత్వం: సంగీతం:
సి. పుల్లయ్య ఘంటసాల
తా: యస్.టి. రామారావు, పద్మశ్రీ వి. నాగయ్య, యల్. విజయలక్ష్మి, శోభన్‌బాబు.
సాగర్ అంజలి
హైదరాబాద్ నిజాంబాద్
ఆటలు: 2-15, 6-00, 9-30
3 వారముల వరకు కాంప్లిమెంటరీలు రెద్దు.
4వ వారం
లక్ష్మీటాకీస్-(పరంగల్)
-పూర్ణా పిక్చర్స్ రిలీజ్

అంజలి
అనరల్ బజార్, నిజాంబాద్
ఫోన్: 74816
ప్రతిరోజు ఉ॥ 10-30 గం॥
అశ్వని పిక్చర్స్:
మాయల మారి
కొత్త ప్రింటు
తా॥ అంజలి, నాగేశ్వరరావు, ముక్కామల, శివరావు.
దర్శకత్వం: వి. శ్రీధర్
రేట్లు: 60 పై., రు. 1/-, రు. 1-40 మరియు 1-80.

బౌద్ధ సంవత్సరము
వైశాఖ శుద్ధ దశమి
వ 3-17 మఘ ఉ 10-30
సావ 5-53 మొ: 7-20 వరకు
తిది 10 + 11 ద్వయం
మాతావానవి జన్మదినోత్సవం
(శాలివాహనశకము : 10-2-1888)
30-4-1966 శనివారము

30 ఏప్రిల్ 1966 శనివారం

పాకిస్తాన్ ఎత్తుగడలు

—(ం)—

పాకిస్తాన్ చైనాతో కలసి భారత్‌పై విద్వేషాన్ని వెలిగక్కుతూ పాశ్చాత్య రాజ్యాలను యునైటెడ్ స్టేట్సును కాదని ఎంతగా వ్యవహరిస్తున్నప్పటికి ఇండియా - పాకిస్తాన్‌ల రెంటిని ఒకే దృష్టితో చూడటము, పైపెచ్చు పాకిస్తాన్‌ను సంతృప్తిపరచడానికి ప్రయత్నించడం జరుగుతున్నది.

ఈ మధ్య పాకిస్తాన్ తమ దేశంలోని అమెరికా స్థావరాల విషయమై కొత్త ఎత్తుగడలను వేసింది. ఈ ఎత్తుగడల అంతరార్థం ఏ విధంగానైనా ఒత్తిడితెచ్చి అమెరికా ఆయుధ సహాయాన్ని పొందడమే. పెషావర్ వద్దగల అమెరికా రేడియో ప్రసార కేంద్రాన్ని మూసివేయుమని పాకిస్తాన్ కోరింది. ఈ రేడియో ప్రసార కేంద్రంకాక పాకిస్తాన్‌లోని సర్గోదా, పెరియన్, పెరాత్‌లలో అమెరికా సైనిక కేంద్రాలున్నాయి. అమెరికా సైనిక సహాయాన్ని పునరుద్ధరించకపోతే వీనిని [illegible] వేయుమని [illegible] గలవనడంలో అతిశయోక్తి ఉండజాలదు.

పాకిస్తాన్ యొక్క ఈ ఎత్తుగడలకు అమెరికా గూఢచారి శాఖ లొంగిపోయి పాకిస్తాన్‌కు సైనిక సహాయాన్ని పునరుద్ధరించుమని జాన్సన్ ప్రభుత్వానికి సలహా ఇచ్చినట్లు తెలుస్తున్నది. యు. ఎస్. విదేశాంగ శాఖ మాత్రం ఇండియాకు, పాకిస్తాన్‌కు సైనిక సహాయాన్ని తిరిగి ప్రారంభించరాదనే అభిప్రాయాన్ని కలిగి ఉన్నట్టుగా భావించబడుతున్నది. జాన్సన్ ప్రభుత్వం ఇంకా ఈ విషయమై ఒక నిర్ణయానికి రాలేదు.

ఇటీవల పాకిస్తాన్ తనకు చైనా నుండి లభించిన టాంకులు, విమానాలను ప్రదర్శించి పాశ్చాత్య రాజ్యాలు ముఖ్యంగా అమెరికా నుండి సైనిక సహాయం లభించకున్నా ఫరవాలేదని తనకు చైనా అండదండలున్నాయని పరోక్షంగా సూచించింది. చైనా రాజ్యవిస్తరణ ప్రమాదాన్ని పాశ్చాత్య రాజ్యాలే కాదు ఆసియాలోని స్వతంత్ర దేశాలన్నీ గ్రహించే ఉన్నాయి. చైనా స్నేహంవల్ల ఇండోనీషియాలో ఎట్టి పరిణామాలు సంభవించాయో ఆఫ్రికా, ఆసియా రాజ్యాల వారంతా ఎరుగుదురు. ఒకవేళ పాకిస్తాన్‌కు అమెరికా తన ఆయుధ సాయాన్ని పునరారంభించి పాకిస్తాన్‌లోగల చైనా నిఘాపులు ఆసైనిక రహస్యాలను గ్రహించి పాశ్చాత్య దేశాల సైనిక శక్తిని ఎప్పటికప్పుడు బట్టబయలు చేయడంలో సందేహం లేదు.

దక్షిణ వియత్‌నామ్‌లో జరుగుతున్న పోరాటంలో వియత్‌కాంగ్ గెరిల్లాలను అణచలేక అమెరికాకు పెద్ద ఊబిలో దిగినట్టయి ఈ యుద్ధం ఎప్పుడు ముగుస్తుందో ఎలా పరిణమిస్తుందో తేలేలా లేకపోవడం తన అధునిక ఆయుధాలను పాకిస్తాన్‌కు సరఫరా చేసి తన సైనిక రహస్యాలు చైనా గ్రహించే విధంగా జరగనివ్వమని హామీ ఇచ్చడానికి వీలులేదు. పాకిస్తాన్ ఎత్తుగడలను యునైటెడ్ స్టేట్సు గ్రహించి ఇండియా-పాకిస్తాన్‌లను ఒకే దృష్టితో చూడడం ఇప్పటికైనా మానుకోవాలి.

హిమాలయ దేవదారు వృక్షాలకుపట్టు చీడ

అమెరికా సహాయంతో దానిని కంట్రోలుచేసే కీటకాల అన్వేషణ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 29

హిమాలయ పర్వత ప్రాంతాలలో పెరిగే దేవదారు మొదలయిన వృక్షాలకుపట్టే చీడ అయిన బాల్సమ్ వూలీ అఫిడ్ అనే చీడను కంట్రోలుచేసే కీటకాల కోసం బెంగుళూరులోని కామన్వెల్తు పరిశోధనాలయం వారు అన్వేషణ జరుపుకున్నారు. ఈ సంస్థకు ఈ మధ్యనే అమెరికా ప్రభుత్వం ఈ పరిశోధనలు సాగించటానికి మరొక 881,880 రూపాయల గ్రాంటు ఇచ్చింది.

బాల్సం వూలీ అఫిడ్ చీడను తినివేసే కీటకాలలో ఏవి ఎక్కువ వున్నాయో పరిశోధకులు పరిశీలిస్తారు.

ఈపరిశోధన అయిదుసంవత్సరాలు. డా॥ పి. వి. రావు నాయకత్వాన జరుగుతుంది. ఆయన ఈ సంస్థలో కీటకశాస్త్రవేత్త (ఎంటమాలజిస్టు)

అమెరికా వ్యవసాయ శాఖవారు ఇచ్చారు ఈ గ్రాంటు. అమెరికా శాంతి ఆహార కార్యక్రమం పరముగా (పి. ఎల్. 480) ఇండియాకు ధాన్యాలు అమ్మగా వచ్చిన ధనము నుంచి దానిని ఇచ్చారు.

వియత్‌నామ్ ఊబి

యు.ఎస్.కు పతనాన్ని తేవచ్చు

సెనెటర్ ఫుల్‌బ్రైట్ హెచ్చరిక

న్యూయార్క్, ఏప్రిల్ 29

అధికారబలం అతిగా పెరిగి పతనమయే రాజ్యపు లక్షణాలు యునైటెడ్ స్టేట్సుకు కాన్పిస్తున్నాయని చరిత్రపుటలు తిరిగివేస్తే సైనికముగా గొప్పదేశాలుగా తయారయి పతనమైన దేశాల ఛాయలు నేడు అమెరికాకు సంక్రమించినట్టుల విదితమవుతున్నదని సెనెటర్ జె.వి. విలియమ్ ఫుల్‌బ్రైట్ అభిప్రాయపడినారు. పూర్వం పర్షియన్ సామ్రాజ్యం నెపోలియన్ ఫ్రాన్సు సామ్రాజ్యం నాజీ జర్మనీ ఇలానే పతనమైనాయన్నారు. వియత్‌నామ్‌యుద్ధం ఇంకా విస్తరిస్తే యునైటెడ్ స్టేట్స్ చైనాతో చైనా రష్యా రెంటిని యుద్ధరంగములో ఎదుర్కొనవలసిరావచ్చని హెచ్చరించారు. సెనెటర్ ఫుల్‌బ్రైట్ సెనెట్ విదేశ వ్యవహారాల కమిటి చైర్‌మెన్

మే 1 నుండి అరగంట భక్తిరంజని

హైదరాబాదు ఆకాశవాణి ప్రసారాలు 6 గంటల నుండే ప్రారంభం

హైదరాబాదు, ఏప్రిల్ 29

మే 1వ తేదీ నుండి ఆకాశవాణి హైదరాబాదు కేంద్రం శాస్త్రీయ కార్యక్రమాలు ఉదయం 6గంటలకే ప్రారంభిందబడుతాయి 6-10నుండి 30ని॥ మిషాలపాటు భక్తిరంజని ప్రసారమౌతుంది 6 45కు సూక్తిముక్తావళి 6-50కి వార్తగోష్ఠి ఉంటాయి

కడప, విశాఖపట్నం రేడియో కేంద్రాలు కూడా మే 1 నుండి సాయంత్రం 5-30నుండి రాత్రి 10-35 వరకూ ప్రసారాలు నిర్వహిస్తుంటాయి శనివారాల్లో మాత్రం ఈ ప్రసారాలు రాత్రి 11-05వరకూ ఉంటాయి.

మే 1వ విభిధశాఖలో 11గంటలకు సంగీతం చిత్రం ప్రసారమవుతుంది.



ఆధునికమైన కోళ్ళ పెంపకంద్వారా. దీనిలో విడివిడి పర్చాట్లు ఉన్నాయి.

చేనేత వస్త్రాలకయి వాడే నూలు

ఎక్సయిజు పన్ను రద్దుచేయాలని అభ్యర్థన

విజయవాడ, ఏప్రిల్ 29

చేనేత వస్త్రాల తయారీకి వాడే నూలుపై ఎక్సయిజు పన్నును రద్దు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని అభ్యర్థిస్తూ చేనేత సహకార సంఘాల ప్రతినిధుల సమావేశం గతరాత్రి ఒక తీర్మానం చేసింది. ఇంకా ఈ సమావేశములో మరమగ్గాల వ్యాప్తిని అరికట్టాలని చీరెలు, ధోవతులు చేనేత పరిశ్రమకే ప్రత్యేకించాలని కోరబడినది.

విజయవాడలో అగ్నిప్రమాదం

వందకుటుంబాలకు నిరాశ్రయత

విజయవాడ, ఏప్రిల్ 29

నిన్న సాయంత్రం సూర్యారావుపేటలో అగ్నిప్రమాదం సంభవించి ముప్పది గుడిసెలు కొన్ని పెంకుటిండ్లు కాలిపోయాయి. ఈ గుడిసెలన్నీ ఒకచిన్న సందులో వున్నాయి. ఫయిర్ ఇంజన్‌లు అందులోకి వెళ్ళి మంటలార్పడము కష్టమైంది. ఈ ప్రమాదములో దాదాపు నూరు కుటుంబాలు నిరాశ్రయమయ్యాయి. అగ్నిప్రమాదకారణము తెలియరాలేదు. ప్రాణనష్టము ఏమీ జరుగలేదు.



ఇటీవల న్యూఢిల్లీలో చదరధర పాఠ్యపుస్తకాల ప్రదర్శనం జరిగింది.
కాబా పుస్తకాను విద్యార్థులుచూస్తున్నారు.

మద్రాసులో వేసవి సైన్సు శిక్షణ శిబిరం

డా[illegible] పాల్గొనుటకు [illegible]

మద్రాస్, ఏప్రిల్ 29

సరయిన పూర్వకృషిలేనిదేవసైన్స్ పరిశోధనలో మార్గ ప్రగతి సాధించలేమని మద్రాసు యూనివర్సిటీ వైస్-ఛాన్సలర్ డా॥ ఎ. లక్ష్మణస్వామి ముదలియార్ ఇక్కడ యూనివర్సిటీ సెంట్రల్ లిబ్రరీ బిల్డింగ్స్‌లో జీవగణిత శాస్త్రాలలో వేసవి శిక్షణ శిబిరాలకు ప్రారంభోత్సవమునేసూ చెప్పారు.

ఈ శిక్షణ శిబిరాలలో పాల్గొనే అధ్యాపకులు అమెరికన్ ప్రముఖులతో సంబంధాలు పెట్టుకోవటం. చర్చలు జరపటం ద్వారా ప్రయోజనం పొందగలరని డా॥ ముదలియార్ చెప్పారు.

యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ అమెరికా అంతర్జాతీయ అభివృద్ధిసంస్థ (యు ఎస్ ఏ ఐ డి) కలిసి ప్రారంభించిన ఈ వేసవి సైన్సు శిక్షణ శిబిరాలు అమెరికాలో జాతీయ సైన్సు ఫౌండేషన్ వారు రూపొందించిన తరగతులలో నడుపబడుతాయి.

జీవ, గణిత శాస్త్రాలలో ఆరు వారాలపాటు జరిగే ఈ శిక్షణ తరగతులలో హైస్కూలు, కాలేజీ యూనివర్సిటీ టీచింగ్ కాలేజీ అధ్యాపకులు 82 మంది పాల్గొనుచున్నారు.

మినిసోటాలోని సెంట్రల్ స్టేట్ కాలేజీ బయాలజీ విభాగం అధ్యక్షులు డా॥ హెరాల్డు హెచ్. హాప్కిన్స్, విన్స్టన్ (న్యూజెర్సీ) యూనివర్సిటీ ఎడ్యుకేషనల్ టెస్టింగ్ సర్వీసుకు చెందిన డా॥ విలియమ్ కాస్ట్రివాన్ బయాలజీ తరగతులు సలహాదారుగా పనిచేస్తారు. క్లింటన్ (న్యూ యార్క్)లోని హామిల్టన్ కాలేజీకి చెందిన ప్రొఫెసరు పి. కాల్డ్వెల్ ఒకటి వ్రాయగా కాలేజ్ ఆఫ్ గ్రేట్ బెతెల్ కాలేజీ గణితశాస్త్ర ప్రొఫెసరు లారీ బిషాప్ గణితశాస్త్ర తరగతుల సలహాదారుగా పనిచేస్తారు.

వేసవి తరగతులు ఇంతకుముందు శీతల దేశాలలో పడువడుతుండేవనీ, ఇప్పుడు ఉష్ణ దేశాలకు కూడా విస్తరించాయనీ, డా॥ ముదలియార్ అన్నారు. డిసెంబరు-జనవరి మాసాలలో హేమంత శిబిరాలు నిర్వహించవలసిందిగా యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్‌కు శాసనోక్త ప్రతిపాదన పంపనున్నట్లుడా॥ ముదలియార్ తెలిపారు.

డా॥ హాప్కిన్స్ ఉపన్యసిస్తూ సైన్స్ చదువుల ప్రాముఖ్యాన్ని వక్కాణించారు.

"విజ్ఞానము ఉప్పెనలాగా పైకి వస్తున్న కాలంలో మనం జీవిస్తున్నాము. ఈ విజ్ఞానాన్నంతా సక్రమమార్గములో అభివృద్ధి పరచి సద్వినియోగం చేసుకొన్నట్లయితే ఈ లోకములో ప్రజల జీవన ప్రమాణాలలో గొప్ప విప్లవం సాధించవచ్చు" అన్నారాయన.

నేటి ప్రపంచాన్ని ఎదుర్కొంటున్న మూడు క్లిష్ట సమస్యలకు ఈ అమెరికన్ ప్రొఫెసర్లు ఇట్లా పేర్కొన్నారు: పరమాణుశక్తి సద్వినియోగం, ఆహారోత్పత్తి, జనాభా వృద్ధి నిరోధం. సైన్సు చదువుల సమస్యలను పరిష్కరించటంతోనే ఈ మూడు ముఖ్య సమస్యల పరిష్కారం కూడా అధారపడి ఉన్నది అన్నారాయన.

పాఫెసరు ఒకిల్వీ కూడా ప్రసంగించారు. గణిత శాస్త్ర వేసవి శిక్షణ శిబిరము డైరెక్టర్ ప్రొఫెసర్ టి. తోట్రాది అయ్యంగార్ సదస్యులకు స్వాగతం చెప్పారు జీవశాస్త్ర శిక్షణ శిబిరం డైరెక్టర్ డా॥ టి.ఎస్. సదాశివన్ అతిథి దనాలతో సత్కరించినది.

బయాలజీ, గణితశాస్త్రం, పాలిటెక్నిక్ ఇంజనీరింగు బోధనా విషయాలలో వేసవి శిక్షణ శిబిరాలు ఈ యేడు 106 కేంద్రాలలో జరుగుతున్నాయి. ఈ శిబిరాలలో 4,300 మంది భారతీయ అధ్యాపకులు, 260 మంది అమెరికన్ నిపుణులు పాల్గొంటున్నారు. ఈ కార్యక్రమానికి అమెరికా 37 లక్షల డాలర్లు విదేశీ మారకములోనూ, 64 లక్షల రూపాయలు స్థానిక ద్రవ్యమానంలోనూ నిధులాలు ఇచ్చింది.

సంస్కృత పండితులు

ఆర్యా!

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం జి. వో. 2896 ద్వారా సంస్కృత పరీక్షలకు యమ్.ఎ. ప్రవేశపెట్టకల్పించుటఎంతయో ముదావహము. కాని ఇందువలన ఉపయోగమేమి? సంస్కృత తరగతులుగల ప్రభుత్వ పాఠశాలలు నామమాత్రమే కదా? కావున ఉత్తరువులవలన సంస్కృత పండితులకు కలుగు ఉపయోగమేమియు లేదు. ఇందువలన సంస్కృతమును అభ్యసించు విద్యార్థుల సంఖ్య పెరుగదు. ప్రభుత్వమునకు నా సవినయముగా సంస్కృత భాషకు ప్రోత్సాహము ఇవ్వవలయునని కోరు అభిలాషయున్నచో సంస్కృత తరగతులు లేని ఉన్నత పాఠశాలలలో తెలుగు పండితులనుగా వీరిని నియమించగలరని విశ్వసించుచున్నాను.

ఇట్లు
మధుసూదన్ హైదరాబాద్.

యోగ వ్యాయామవిద్యా ప్రదర్శనం

హైదరాబాద్, ఏప్రిల్ 29

పదవ యోగ్యతా పత్రములు పొందిన యోగానందవీణ శ్రీ నల్లగొండ రామచంద్రరావుగారిచే 84 యోగాసనములు, సూర్యనమస్కారములు 108 అంజనేయ నమస్కారములు అన్నిరకాల ప్రాణాయామాలు 1-5-66 ఆదివారము సాయంత్రం 5గంటలకు హైదరాబాదు నల్లకుంట శంకరమఠంలో 4-75-66 బుధవారం సాయంత్రం 8 గంటలకు ఖాంతీ హెవీఎంజినీరింగ్ లిమిటెడ్ క్లబ్ రామచంద్రాపురం హైదరాబాదు 32లోన ప్రదర్శించబడును.

మెరిట్ స్కాలర్ షిప్‌ల అంతరార్థం

ఆర్యా!

తల్లిదండ్రుల ఆర్థిక పరిస్థితి మొదలగు కారణాలపైగాక మెరిట్ స్కాలర్ షిప్పులను కేవలం విద్యార్థుల యోగ్యతలను బట్టే ఇస్తారని శాసించడమైనది. మెరిట్ స్కాలర్ షిప్పులంటే కేవలం విద్యార్థుల యోగ్యతను బట్టే ఇచ్చేవేమ. కాని విద్యాసంవత్సర అంతములో మెరిటు స్కాలర్ షిప్పులు పొందినవారు-15 వందలకన్నా తక్కువ ఆదాయము కలవారి పిల్లలే ఇవ్వబడుతాయని తెలుప బడినది. విద్యాశాఖ ఈ సంబంధముగా ఉత్తరువులు జారీచేసింది. ఆర్థిక స్థితిని లెక్కకు తీసుకొనడము ద్వారా విద్యార్థుల యోగ్యతకు కల్లదండ్రుల ఆర్థిక స్థితిని అంకెవేయడము శోచనీయమైన విషయం. నా ఉద్దేశ్యం ఆర్థికంగా వెనుకబడి ఉన్న విద్యార్థులకు స్కాలర్ షిప్పులు లభించగూడదని కాదు, తప్పక వారికి లభించవలెను. వారిపట్ల నాకు సానుభూతి కలదు.

మెరిటు స్కాలర్ షిప్పులను ఆర్థిక కారణాలచే పరిశీలించి ఉన్నాకూడా విద్యార్థులకు లభింపకుండ చేయడము వల్ల వారికి ప్రోత్సాహము తగ్గి ఎంతగా రాణించాలో అంతగా అభివృద్ధి కాదలేరు. కల ప్రతిభను చాటుకొనాలనే పోటీతత్వము వారిలో నశించి పోగలదు. అందువల్ల మెరిటుస్కాలర్ షిప్పులని వీనిని నిర్వచించడము కేవలం బూటకం ప్రజలను మోసపుచ్చటమే కాగలదు. విద్యాశాఖ ఈయథార్థాంశాన్ని గ్రహించి మెరిటుస్కాలర్ షిప్పులు కేవలం యోగ్యతగల విద్యార్థులకు లభించునటుల తమ పూర్వ ఉత్తరువును సవరించాలని కోరుకున్నాను.

ఇట్లు
సి. కృష్ణమూర్తి
సుల్తాన్ షాహి హైస్కూల్
పేరెంట్సు కమిటీ ఉపాధ్యక్షులు

పరీక్షహాలులో ఇన్విజిలేటర్ల జవాబులు

ఆర్యా!

మొన్న జరిగిన యూనివర్సిటీ పరీక్షలకు యమ్. ఎ. పరీక్షార్థిగా నేను వెళ్ళడం సంభవించింది. అయితే అక్కడ జరిగిన పరీక్షావిధానం పరీక్షలకు యూనివర్సిటికి గూడ అవమాన కరముగా ఉంది. ఎందుకంటే కొంతమంది "ఇన్విజిలేటర్లు" పరీక్షకులయిన పరీక్షార్థులకు జవాబులుచెప్పడము నేను వారి చెవులారా విన్నాను. కంటెయే నేను మేయశాపేమి చేయగలదన్నట్లు ఇన్విజిలేటర్లే జవాబులు వ్రాయించడము గమనిస్తే పరీక్షల విలువేమిటో వేరుగా చెప్పనవసరము లేదు. ఇకమీదటనైనా యూనివర్సిటీ అధికారులు ఇన్విజిలేటర్ల నియామకములో తగుజాగ్రత్త వహించెదరని, వారివారి విద్యార్థులకు సంబంధించని పరీక్షార్థులే ఇన్విజిలేటర్లగా వారి నియామకం జరిపించగలరని యూనివర్సిటీ పరీక్షల విలువను తగ్గకుండునట్లు చూచెదరని ఆశించుచున్నాను.

ఇట్లు
ఒక విద్యార్థి
హైదరాబాద్

....

బర్మా-పాకిస్తాన్ సరిహద్దు

ఎల్లల నిర్ణయానికి ఒప్పందం

రంగూన్, ఏప్రిల్ 29

బర్మా-పాకిస్తాన్‌లు ఉభయ దేశాల సరిహద్దు ఎల్లల నిర్ణయించుకొనడానికి నేడు ఒప్పందం చేసుకున్నారు.

ఈనెల 7వ తేదీన బర్మాఅధ్యక్షులు జనరల్ నెవిన్ పాకిస్తాన్ సందర్శనకు వెళ్ళినప్పుడు ఫార్మల్‌గా ఈ ఒప్పందముపై సంతకం పెడుతారు.

టెండర్ నోటీస్

ఈ క్రింద చూపబడిన వస్తువులకుగాను సీలు టెండర్లు (మే నెల 66 మొదలు అక్టోబర్ 66 వరకు) అసిస్టెంటు రిసర్చ్ ఆఫీసర్ పెమెన్ బ్యాంక్ వారిచే కోరబడుచున్నవి. ఆ టెండరులు ఈ కార్యాలయములో ది. 5-5-1966 సాయంత్రము గం. 8-30 లోపుగా ముట్టవలయును. ఆ సీలు టెండరులు ది. 5-5-1966 సాయంత్రము గం. 4-30 లకు తెరువబడును. ఈ విషయములు అయిన కావలసినయెడల కార్యాలయము పని సమయములలో అనగా ఉ॥ గం. 10-30 మొదలు సాయంత్రము 5 గం. లోపుగా తెలుసుకోగలరు.

1.	మొక్కజొన్న	4500 కిలోలు
2.	ఫల్లి పిండి	9000 ,,
3.	తవుడు (బియ్యము)	7200 ,,
4.	ఉప్పు	1270 ,,
5.	కంచగడ్డి చిన్న మోపులు	68000 ,,
6.	వచ్చిజొన్న గడ్డి (కడివి)	54000 ,,
7.	లూసర్న్	18000 ,,
8.	జొన్న చొప్ప	81500 ,,

అసిస్టెంట్ రిసర్చ్ ఆఫీసర్
పెమెన్ బ్యాంక్, హైదరాబాద్ (పీతాంబేట)

దాచిఉంచిన వడ్లు, బియ్యం కనుగొనడానికి పోలీసు శాఖ కృషి

హైదరాబాదు, ఏప్రిల్ 29

ప్రభుత్వ దృష్టికి తేక రహస్యంగా దాచి ఉంచిన వడ్లు, బియ్యం నిల్వలు దొంగ రవాణాను లేక దాచిఉంచడాన్ని కనిపెట్టడంలో రాష్ట్రపు అన్ని ప్రాంతాలలో పోలీసు వత్యేక సిబ్బంది అధికారులు నిమగ్నమై ఉన్నారు.

రాజ్య సమాచారాన్ని అనుసరించి కరీంనగరం జిల్లా కేశవపట్నంగ్రామంలో 20 క్వింటాళ్ల వడ్లను పట్టుకున్నారు ఈ ధాన్యాన్ని దాచిఉంచిన వి. వెంకటయ్య అరెస్టు చేయబడినారు. ఏప్రిల్ 25 వ తేదీన ప్రత్యేక పోలీస్ సిబ్బందివారు నిడుజోలు వెంకటేశ్వర రైస్ మిల్లు పార్టనర్ జి వి. వున్నయ్యను బ్లాక్ మార్కెటు ధరకు బియ్యం అమ్ముతున్నందుకు అరెస్టు చేశారు. ఇదేరోజు హాలవాగ్రామంలో ఐదు బండ్లలో తీసుకొని వెళ్ళుతున్న 89 బస్తాల జొన్నలను వాటిలోగల 7 గురిని అరెస్టుచేయబడినారు. ఇదేరోజు విశాఖపట్నంలో ప్రయాణికులరైలు మూడవపెట్టెను పోలీసులు సోదాచేసి 18 బస్తాల బియ్యాన్ని పట్టుకున్నారు. ఈ బియ్యం మైసూరి రాష్ట్రానికి కేరళకు తరలుతుండగా పట్టుకొనడం జరిగింది.

దివాన్ దేవిడివద్ద 1-5-66
ఆదివారం ఉ॥ 10 గం. వేలం

నడగొట్టబడిన మిలిటరీ బ్యారక్స్ నిర్మాణపు సామాగ్రి

పండరాబాదు కరుగేటెడ్ షంక్ షీట్స్ మంగుళూరు కవేలీలు, పాకాడ్ రాళ్లు, టేక్ వుడ్ దూలములు, వాసములు, రెంటల్స్, తలుపులు, కిటికీలు, అనేక నిర్మాణపు వస్తువులు, కొయ్య, స్టీల్ ఫర్నిచర్, అలంకరణ వస్తువులు, ఫ్యాకరీ, డ్యూరీలు, పంకాలు, సైకిళ్లు అనేక రకాల గృహోపయోగకరమైన వస్తువులు. 30-4-66 శనివారము తనిఖీ.

కె. మూసా అండ్ సన్స్
ఆక్షనీర్స్, ఫోన్: 44111

అత్యవసర స్థితి, రక్షణ నిబంధనల తొలగింపు

మితవాద కమ్యూనిస్టుపార్టీ డిమాండు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 29

అత్యవసర పరిస్థితిని ఎత్తివేయాలని భారత రక్షణ చట్టాన్ని రక్షణ నిబంధనలను ఉపసంహరించాలని భారతమితవాద కమ్యూనిస్టు పార్టీ కోరింది.

రక్షణావసరాల దృష్ట్యా కొన్ని పరిహార్దు రాష్ట్రాలలో ఉపయోగించడానికి రక్షణ నిబంధనలు అవసరమన్న కేంద్ర ప్రభుత్వ వాదనను ప్రస్తావిస్తూ దేశరక్షణ అవసరాలకన్నా ఈ నిబంధనల దుర్వినియోగమే హెచ్చుగా ఉన్నదని ఈ పార్టీ పేర్కొన్నది.

ఇరవయానుంచి అమెరికాకు ఎక్కువగా ఎగుమతి అవుతున్న వాటిలో వస్త్రాలుకూడా ఉన్నాయి; న్యూయార్కు నగరంలో ఒక అమెరికన్ వనితను అని ఆకర్షించిన దృశ్యం.



తారాపూరు అణువిద్యుచ్ఛక్తి కేంద్రానికి అమర్చేందుకు తయారవుతున్న భారీ ఉక్కు పాత్ర. ఇటువంటివే మరొక రియాక్టర్ కు కూడా తయారవుతున్నాయి. ఇవి పూర్తయి పనిచేయటం మొదలైతే రోజుకు 400 మెగావాట్ల విద్యుచ్ఛక్తి ఉత్పత్తి అవుతుంది.

ప్రకటన

హైదరాబాద్ ప్లేవన్ రోడ్‌లోని సెటిల్‌మెంట్స్ డైరెక్టర్ కార్యాలయంలో ఎన్నట్టి మమారు 5 టన్నుల రద్దీ లోహం దిగువ నిబంధనల ననుసరించి 10-5-66 ఉ॥ 11-0 గం. బహిరంగ వేలం చేయబడును.

1. టన్నుకు కనీసమైన పాట రు. 200/- మరియు ప్రెస్ కటింగ్స్‌కు టన్నుకు కనీసమైన పాట రు. 210/-

2. గెలుపొందిన పాటదారు తన పేర లాట్ కొట్టబోవు వెంటనే పాట మొత్తములో 25% డిపాజిట్ చేయాలి. మరియు మిగతా పాట పైకం చెల్లించిన తర్వాత వేలం అమ్మకం తేదీనుండి 8 రోజులలోపు వస్తువుల తీసుకొని వెళ్ళవలెను. లేదా మొదట డిపాజిట్ చెల్లించిన పైకం స్వాధీనపరచుకొని, వస్తువులను పాటదారు బాధ్యతపైన తిరిగి వేలంవేయబడును. వచ్చిన తక్కువ వుంటేమొదట ల్యాండ్ రెవెన్యూ బకాయిలుగా రాబట్టుకోబడును.

(సం) గురుదాస్
సెటిల్మెంట్స్ డైరెక్టర్.

ఆంధ్రప్రదేశ్ స్టేట్ రోడ్ ట్రాన్స్‌పోర్టు కార్పొరేషన్

టెండర్ నోటీస్ నెం. 1/66-67

గుంటూరు ఎ. పి. ఎస్. ఆర్. టి. సి. ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ చే దిగువ సుదాహరించిన పని అంశముల ప్రతిపాదికి పి డబ్ల్యు. డి. హైవేస్ రైట్వేస్, మున్సిపాలిటీలలో రిజిస్టరయిన కంట్రాక్టర్ల నుండి సీలుకవర్లలో సీల్డు టెండర్లు కోరబడుచున్నవి. టెండర్లు 5-5-66 సా॥ 3 00 గం. వరకు తన కార్యాలయంలో ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ చే స్వీకరించబడును. అదేరోజు సా॥ 3-30 కు తెరువబడును. టెండర్లు తెరచే సమయానికి టెండర్ దార్లు హాజరుకావచ్చును.

పని పేరు	పని స్థానం	ధరావతు డిపాజిట్	టెండర్ షెడ్యూల్ ఖరీదు	టెండర్లు అమ్మే తేదీ
		రు.	రు.	
1. గుంటూరులో డిపో మేనేజర్ క్వార్టర్స్ నిర్మాణం.	టి-2	470/-	5-10	28-4-66
2. గుంటూరు జిల్లా తెనాలిలో డిపో మేనేజర్ క్వార్టర్స్ నిర్మాణం.	టి-2	625/-	5-10	28-4-66
3. గుంటూరు జిల్లా నర్సరావుపేటలో డిపో మేనేజర్ క్వార్టర్స్ నిర్మాణం.	టి-2	424/-	5-10	28-4-66

పని అప్పగించేలోపు పాలసెన్సీ, అనుభవం, ఇన్‌కంటాక్స్ క్లియరన్స్ సర్టిఫికెట్లు పంపుచూ రిజిస్టర్ చేయించుకొనుటనుబట్టి రిజిస్టర్ కాని కంట్రాక్టర్లుకూడా టెండర్ పంపవచ్చును.

టెండర్ షెడ్యూల్స్ ప్రతి పనికి రు. 5-10 నగదు లేక మరియార్డరు రూపాన చెల్లించి ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్, ఎ. పి. ఎస్. ఆర్. టి. సి. రెడ్ టాంక్ గుంటూరుమండి 28-4-66 నుండి పని రోజులలో ఎప్పుడైన పొందవచ్చును. తనిఖీకై డ్రాయింగులు ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ ఎ. పి. ఎస్. ఆర్. టి. సి. గుంటూరు డివిజన్ కార్యాలయంలో చూచుకోవచ్చును.

ధరావతు పైకం డిపాజిట్ చెల్లించని టెండర్లు నిరాకరించబడును. ధరావతు పైకం ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ ఎ. పి. ఎస్. ఆర్. టి. సి. రెడ్ బ్యాంక్, గుంటూరు పేర నగదు, లేక బ్యాంకు డ్రాఫ్టులద్వారా చెల్లించవలెను. చెక్కులు స్వీకరించబడవు.

(సం) సి. ఎస్. శివరామయ్య
ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్
గుంటూరు డివిజన్, గుంటూరు

శస్త్ర చికిత్స లేకుండా 24 గంటలలో విశ్రాంతి పొందగలరు

ఒక లేక మీరు చిన్న తనములో తెడుగా తిరిగినను, లేక వయస్సు జాటిన కారణముగా, బలహీనత గాను మరియు అనేక విధములుగా పాధారణమైన మందులను తీసుకొనుట వలన రోగము వయము కాక విసుగు చెందిన యెడల ఈ దివ్యమైన ప్రఖ్యాతి గాంచిన

డా॥ రాయ్ (గవర్నమెంట్ రిజిస్టర్డు) సెక్స్ స్పెషలిస్టు వారి విధములైన గుప్త రోగము అను నయముచేసిన వారినిగలిసినా పోగొట్టుకొన్న శక్తిని, ఆరోగ్యమును, యౌవనమును, మరల 24 గంటలలో పొంది తమ జీవితమును, సుఖవంతము చేసుకొనుడు.

వరముల యొక్క బలహీనతకు మందులవలెనే కాక, విద్యుచ్ఛక్తి యంత్రముల వలన కూడ బాగుచేయబడును. దీని వలన అతిత్వరలో విశ్రాంతి పొందగలరు.

సంప్రదించు సమయము... ఉ॥ 8 గం॥ నుండి 1 గం. సా॥ 4 గం॥ నుండి 9-30 గం॥

రాయ్ మెడికల్ హాల్
1వ అంతస్తు పెంట్ మేరిస్ రోడ్, సుపోహర్ టాకీసు పక్కనుండు
సికింద్రాబాద్.

వియత్నామ్ "నిర్మాణాత్మకమైన" జవాబు

అమెరికా ఇంకా ఎదురుచూస్తున్నదని అర్థం గోల్డుబర్గు వివరణ

ఐక్యరాజ్య సమితి, ఏప్రిల్ 29

వియత్నామ్ యుద్ధాన్ని అంతమొందించటానికి బేషరతు సమాలోచనలుజరిపే విషయంలో అమెరికా ఇప్పటికీ సిద్ధంగానే ఉన్నది. అయితే ఈ ప్రతిపాదనకు కమ్యూనిస్టులనుంచి ఇప్పటికీ "నిర్మాణాత్మకమైన" జవాబులేదు; అని సమితిలో అమెరికా ముఖ్య ప్రతినిధి రాయబారి ఆర్థర్ జె. గోల్డుబర్గు శనివారంనాడు చెప్పారు.

ఉత్తర వియత్నామ్‌పై విమాన దాడులన్నిటినీ ఆపివేసినట్లయితే, అది శాంతి సంభాషణలలో పాల్గొంటుందని అజ్ఞాత సోవియట్ అధికారి ఒకరు ఒక ప్రతినిధి బృందానికి చెప్పిన ఉదంతాన్ని గురించి అడిగిన ప్రశ్నకు ఆయన పై విధంగా జవాబు చెప్పారు.

"అలాంటి వర్తమానం ఏదీ వాళ్ళ నుంచి మాకు అందనూలేదు, మరెవరికైనా అలా చెప్పిన సంగతి మాకు తెలియనూలేదు" అన్నారు రాయబారి గోల్డుబర్గు.

రాయబారి గోల్డుబర్గు చేసిన ప్రకటన పాఠం ఇది:

పత్రికలు ప్రకటించిన అలాంటి సమాచారం ఏదీ అమెరికాకు అందలేదు. వాషింగ్టన్‌లోనూ, మాస్కోలోనూ, న్యూయార్కులోనూ తరచుగా చోట్ల సోవియట్ యూనియన్‌తో మేము ఎప్పటికప్పుడు సంభాషిస్తున్నా ఈ విషయం గురించి మాతో ప్రస్తావించటంగానీ, మరొకరి ద్వారా మాకు తెలపటంగానీ జరగలేదు.

భద్రతామండలి సమావేశంలో వియత్నామ్ సమస్యపై జరిగిన చర్చలో సోవియట్ రాయబారి ఫెడరెంకో సోవియట్ వైఖరిని వెల్లడించారు. ఉత్తర వియత్నామ్‌పై అమెరికా పైనిక చర్యలను ఏకపక్షంగా ఆపివేయటమే కాకుండా, హనాయ్ ప్రతిపాదించిన నాల్గు సూత్రాలను గురించి వాటిని మేము అమలుజరపాలని చెప్పారు శ్రీ ఫెడరెంకో. దక్షిణ వియత్నామ్‌లోని కమ్యూనిస్టు ఫ్రంటు (జాతీయ విమోచన సంఘటన)ను దక్షిణ వియత్నామ్ ప్రజల నిజమైన ప్రతినిధి అని పేర్కొంటూ ఉద్దేశంతో అమెరికా తరఫున కూడా 87 రోజులు విమానదాడులను ఆపివేసింది దీని ఫలితంగా హనాయ్ చర్యలు జరపటానికి నిరాకరించటం, మరింత ముందుకుపట్టు ప్రదర్శించటం జరిగింది. బేషరతు చర్చలలో సంతోషంగా పాల్గొంటామని, అలాగే ఎదిరివారు కూడా యుద్ధ చర్యలను తగ్గించాలనీ, ఎలాంటి చర్చలకైనా, రాయబారాలకైనా, కాల్పుల విరమణ ప్రధానాంశం కావాలనీ, మా 14 సూత్రాల ప్రణాళికను స్పష్టపరచడం జరిగింది. ఈ ప్రతిపాదనలకు ఇంతవరకు నిర్మాణాత్మకమైన జవాబురాలేదు. ఇప్పటికీ ఆ ప్రతిపాదనలకు మేము కట్టుబడి ఉంటాము.

ముగ్గురుని చంపిన మదించిన ఎద్దు

జలంధర్, ఏప్రిల్ 29

ఒక ఎద్దు బాగా మదించి ఒక స్త్రీతో సహా ముగ్గురిని పొడిచి చంపింది పరోక్షంగా 18 మందిని గాయపరచింది. ఈ ఘటన గత రాత్రి ఫాంటన్ గంజ్ ప్రాంతములో జరిగింది. పోలీసులు వెళ్ళి ఆ ఎద్దును చంపారు.

42.02 మీ (7140 కి॥లోపై)
(హైదరాబాద్ మాత్రమే)
ము॥ 12-30 ఎమ్. పరోక్షం 1-00 హైదరాబాదు ఎ వలె, 2-10 వాద్య సంగీతం, 2-20 హైదరాబాదు ఎ వలె, 4.00 ప్రసార సమాప్తి.

60.12 మీ (4990 కి॥లోపై)
సా॥ 5-30 హైదరాబాదు ఎ వలె, 7-00 తెలుగు, 7-15 హైదరాబాదు ఎ వలె, 9 15 ఆంగ్లంలో 9-30 కర్ణాటక సంగీత కచేరీ (విజయవాడనుండి కి॥లే), 10-30 హైదరాబాదు ఎ వలె 10-35 ప్రసార సమాప్తి.

విజయవాడ

357.1 మీ (840 కి॥లోపై)
ఉ॥ 6.00 వందేమాతరం, 6-10 భక్తిరంజని: 6-40 ఆంగ్లములో వార్తలు, 6-45 సూక్తి ముక్తావళి, 6-50 వాద్యసంగీతం, 7-00 తెలుగు, 7-15 సంగీత శిక్షణ, (పీటియర్లకు) 7-30 అమరవాణి (హైదరాబాదు నుండి కి॥లే) 7-45 సుమధుర సంగీత 8-00 ఆంధ్రా, 8-15 హిందీ, 8-30 బొమ్మరిల్లు 9-15 ప్రసార సమాప్తి. (చివరపేజీ చూడుడు)

లివ వారం

అసమాన సాహస కృత్యాలతో బిరుదాన్నిచ్చే చిత్రం.

ఓ. ఎస్. ఎస్. 117
మిషన్ ఫర్ ఎ కిల్లర్

(పరోక్షనులకు మాత్రమే)
(ఈస్టుమన్‌కలర్, ఫోన్‌స్కోప్)

2వ మహత్తర వారం

రాజేశ్వర్-సికింద్రాబాద్
ఆటలు: 3-30, 6-00, 9-30

విజయవంతమైన 6వ సంయుక్త వారం

ఎ.వి.యం. ప్రొడక్షన్స్ వారి

* లాడ్లా *

దర్శకత్వం: కృష్ణన్ పంజు
సంగీతం: లక్ష్మీకాంత్ ప్యారేలాల్
తా॥ బలరాజ్ సహాని, నిరూపరాయ్, కుమార్ మగాని వగైరా

రాయల్, హైదరాబాద్ — ఆషా, సికింద్రాబాద్ — నటరాజ్
రోజూ 3 ఆటలు: 3-15, 6-15, 9-30
---మూవీస్ విడుదల

నౌఫల్-హైదరాబాద్
ఆటలు: 2-30, 6-30, 9-30
-విజయ రిలీజ్

15వ సంయుక్త వారం

అన్నపూర్ణావారి
ఆత్మగౌరవం

నేడే చూడండి — నేడే చూడండి

విశ్వశాంతి పిక్చర్స్ సమర్పించు, మంజులా సిండికేట్స్

* యెవరాస్త్రి? *
(తెలుగు)

తా॥ బి.సరోజాదేవి, ఎమ్.జి.రామచంద్రన్, నంబియార్, నాగేష్, మనోరమ.
నిర్మాత: వి. విశ్వేశ్వరరావు — దర్శకత్వం: శంకర్

కమల్, హైదరాబాద్ — రీగల్, (హైదరాబాద్, కైరతాబాద్) — మనోహర్, సికింద్రాబాద్
ప్రతిరోజూ 3 ఆటలు 3-00, 6-15, 9-30
--వారి రిలీజ్

దీపక్-హైదరాబాద్
ఆటలు: 2-00, 5-45, 9-30
మరియు శ్రీనివాస్-వరంగల్
రోజ్-కరీంనగర్

8వ సంయుక్త వారం

"దేఖో మేరా దిల్ మచల్ గయా" ప్రవణపేయమైన పాట విని ఆనందించండి

వీనస్ పిక్చర్స్: (మద్రాసు)

* సూరజ్ *
(టెక్నికలర్)

తా॥ వైజయంతిమాల, రాజేంద్రకుమార్, అజిత్, ముంతాజ్, జాగిర్దార్, డేవిడ్, ఆగ, జానీవాకర్.

నిర్మాత: ఎస్. కృష్ణమూర్తి — దర్శకత్వం: టి. ప్రకాశరావు — సంగీతం: శంకర్-జైకిషన్

జమ్‌ఖుడ్ మహల్, పర్కంటిపన్లు), హైదరాబాద్ — మినర్వా, సికింద్రాబాద్
రోజూ 3 ఆటలు: 3-30, 6-00, 9-30

మినర్వాలో ఆటల సమయాల్లో మీ సీట్లు రిజర్వు చేసుకోండి

మరియు అశోక్-నిజామాబాద్ — శ్రీవిజయ-హన్మకొండ
త్వరలో: రీగల్-లాతూర్ — రీగల్-బారంగాబాద్
—అశోక్ టేకీస్ అండ్ కంపెనీ, రిలీజ్

100% Waterproof
TARPAULINS
and CANVAS
GANGJI DAMJI & Co.
TALPATRIWALA
34/36, VeerVithal Chandan St., Masjid Bunder Road., Bombay-3 Tel: 326952 Grams: 'Polin cover'

ఐకే వ్యవహారంపై కాశ్మీర్ ప్రభుత్వ అపీలు

సుప్రీంకోర్టు నిర్ణయం నాయిదా

న్యూఢిల్లీ, ఏప్రిల్ 29

అయ్యంగార్ విచారణా సంఘ తీర్పును ప్రశ్నిస్తూ సుప్రీం కోర్టులో కాశ్మీర్ ప్రధాని బక్షీ గులాంమహ్మద్ వ్యవహారంపై హైకోర్టు ఇచ్చిన తీర్పు మీద కాశ్మీర్ ప్రభుత్వం వెట్టుకున్న అపీలుపట్ల నిర్ణయాన్ని సుప్రీంకోర్టు నాయిదా వేసింది.

నేటి రాత్రి నేటి రాత్రి

తప్పక చూడండి

టూటూమూవీస్
తేనెమనసులు
(ఈస్ట్ మన్ కలర్ -చిత్రం)
దర్శకుడు: ఆదుర్తి సుబ్బారావు * నిర్మాత: C. సుందరం * శ్రీప్రదర్శన్

రాహత్ మహల్
ముషీరాబాద్, హైదరాబాద్
ఆటలు: 2-30, 6-00, 9-30
-శ్రీ ఫిల్మ్స్

నేటి రాత్రి నేటి రాత్రి
హాస్యరస ప్రధానమైన అత్యుత్తమ వినోద చిత్రం
"WAY OUT WEST & OUR RELATIONS"
(డబుల్ ప్రోగ్రామ్)
తారాస్టార్ లారెల్, ఆలివర్ హార్డీ
ప్యారడైజ్ నిజాం దాబాద్
ప్రతిరోజు 3 ఆటలు: 3-30, 6-30, 9-30
-హాన్స్ పిక్చర్స్ రిలీజ్

నేడే చూడండి నేడే చూడండి



అనంత్ అలంకార్
హైదరాబాద్ నిజాంబాద్
ఆటలు: 2-30, 6-00, 9-30
మరియు రామా-వరంగల్

రెండు థియేటర్లలోను వైతరగతులకు మీ సీట్లు ఆటల వేళలలో రిజర్వు చేయించుకొనండి.

నవరాత్రి

తదుపరి మార్పు: పిక్చర్ ప్యాలెస్-నిజామాబాద్
-నవయుగ

Edited printed and published by M. Narotham Reddy M. A. for the Golconda Publications, Ltd At Golconda printing press Hyderabad (A.P.)

సైన్యంలో ఉపయోగించే ఆయుధాలు

ఆదిమ మానవులు ఆత్మరక్షణకు రాళ్ళను ఉపయోగించటంలో ఆయుధాల అవసరం యేర్పడింది. ప్రపంచంలో జీవించ గలగటానికి జరిగే పోరాటంలో, శత్రువుపై దండెత్తటానికి స్వశక్తికితోడు ఇతర వస్తువులనుకూడా వినియోగించ వలసి వుంటుందని, మొదటిసారి అప్పుడు వారు గ్రహించారు. అయితే, మొట్టమొదట కర్రను వినియోగించటం జరిగిందో లేక రాతిని వాడడం జరిగిందో చెప్పటం కష్టం. కాలం గడచినకొలదీ మానవుడు ఆయుధాలను అభివృద్ధిపరుస్తూ వచ్చాడు. దుడుకుకర్ర, ఒడిసెల అంబురిల్లా, కత్తి, ఈటె మొదలైనవి తయారు చేశాడు.

తుపాకిమందునుకనిపెట్టడంతో, యుద్ధం విషయంలో విప్లవాత్మకమైన మార్పులు వచ్చాయి. తుపాకులు, రైఫిళ్ళు కలిగివున్న సైనికులు, రైఫిళ్ళు కలిగివున్న సైనికులు, పురాతన ఆయుధాలు ధరించిన శత్రువుకు భారీ ఎత్తున నష్టం కలిగించుతారు. అదే విధంగా తుపాకులు కోటలనూ, కోటబురుజులనూ ధ్వంసం చేయగలుగుతాయి.

మొదటిసారి తుపాకి గుండును ప్రేల్చినప్పటినుంచీ మానవుడు తుపాకులు మొదలైన వాటిని అభివృద్ధి పరచటానికి, అంటే ఎక్కువ దూరంలోవున్న వాటిని కూడా వాటితో ప్రేల్చటానికీ, వాటివిధ్వంసక శక్తిని పెంచటానికీ, కృషి చేశాడు. ఈ కృషి ఫలితంగానే, రకరకాలైన ఆయుధాలనుకనిపెట్టడం జరిగింది. ఈ ఆయుధాలు ఒక్కొక్కటి ఒక్కొక్క విధంగా వినియోగపడతాయి.

సైన్యం ఉపయోగించే ఈ ఆయుధాలను పరిశీలించి, వీటిలో ఒక్కొక్క ఆయుధం ఏ విధంగా ఉపయోగపడేదీ తెలుసుకోటం అవసరం. పిస్తోలు, రివాల్వరు, ఈ ఆయుధాలన్నిటిలోకీ చాలా చిన్నవి. ఇవి తేలికగా వుంటాయి. వీటిని చేతితో తీసుకు పోవటానికి వీలౌతుంది. స్వల్పదూరంలోవున్నవాటిపై కాల్పులు నిర్వహించటానికి ఈ ఆయుధాలు ఉద్దేశించబడినాయి. ఈ ఆయుధాలతో తడవకు ఒక తుపాకి గుండునుమాత్రం ప్రేల్చటానికి వీలౌతుంది. ఒకసారి ప్రేల్చిన తరువాత దీనిలో మరల తుపాకి గుండు అమర్చవలసివుంటుంది. ఇందువలన ఎక్కువ కాలం వృథా అవుతుంది. సెమీ-ఆటోమాటిక్ పిస్తోలులో ఎక్కువ తుపాకి గుండ్లను ఒకేసారి అమర్చవచ్చును. ఇందువలన, కాలం వృథాకావడంజరగదు. రివాల్వరులో వర్తులాకారంలో వుండే ఆరలో తుపాకి గుండ్లను అమరుస్తారు.

ఎక్కువదూరంలోవున్నవాటిపై కూడా ప్రేల్చటానికి వీలైన ఆయుధాలూ విధ్వంసకశక్తిఅధికంగావున్న ఆయుధాలూ, సైనికులకు అవసరం. స్వల్పదూరంలో వున్నవాటిపై ప్రేల్చటానికి మాత్రమే రైఫిల్ బాగా ఉపయోగపడుతుంది. అందుచేత, రైఫిలును అభివృద్ధిపరచటానికి ప్రపంచమంతటా కృషిజరిగిందంటే, ఆశ్చర్యపడవలసిందిలేదు. ఈ దేశంలో ఇషాపూర్ సెమీ ఆటోమాటిక్ రైఫిల్ నమూనాపొందించటం, అభివృద్ధి పరచటం జరిగింది. ఈ ఇషాపూరు రైఫిల్ తోదూరంలోవున్న వస్తువులపైతుపాకి గుండ్లను ప్రేల్చటానికి వీలౌతుంది దీనికి విధ్వంసకశక్తి కూడాఅధికం. పదాతిదళంఉపయోగించేఆయుధాలలో ఇదిప్రధానమైంది.

ఆటోమాటిక్ ఆయుధాలు

సెమీ ఆటోమాటికు ఆయుధాలతో తడవకు ఒక్కతుపాకిగుండు మాత్రమే ప్రేల్చవీలౌతుంది. ఆటోమాటికు రైఫిళ్ళు, మరతుపాకుల వంటి ఆటోమాటికు ఆయుధాలు, మీట నొక్కగానే అగ్నివర్షం కురిపిస్తాయి. వీరికి రెండోసారి మీట నొక్కనవసరంలేదు. అందువలన, ఆటోమాటిక్ ఆయుధాలకు మందుగుండు సామగ్రి ఎక్కువగా అవసరమౌతుంది.

తేలిక రకపు మరతుపాకిబరువు సుమారు 15పౌన్లనుంచి 20పౌనులు వుంటుంది. దీన్నిరహస్యంగా దాచి వుంచటంకూడాసులభం. ఒకచోట నుంచిమరోచోటకు దీన్నిసులభంగా తీసుకువెళ్ళవచ్చు. ప్రక్కగా ఎగురుతున్న టపానాన్ని కూడా దీనితో పడగొట్టవచ్చు. బ్రెన్ గనును తేలిక రకపు మరతుపాకికి నమూనాగా చూపవచ్చును.

మధ్య రకపు మరతుపాకితో నిమిషానికి 250 గుండ్లుఎక్కువసేపు ప్రేల్చటానికి వీలౌతుంది. మెషిను కార్బైను కూడా ఆటోమాటికు ఆయుధమేను. పిస్తోలులో వినియోగించే మందుగుండుసామగ్రినే దీనిలోనూ ఉపయోగిస్తారు. రైఫిల్ పిస్తోలుకు బదులుగా ఈఆయుధాన్ని వాడవచ్చు. గోరిల్లాయుద్ధాలు, రాత్రివేళ కావలాపిడుగు నిర్వహించటం మొదలయిన వాటిలో ఈ ఆయుధాలు ఎక్కువగా ఉపయోగపడుతాయి. స్టెన్ గను కూడా మెషిను కార్బైను ఆయుధమేను.

గ్రెనేడు

పదాతిసైనికులకు గ్రెనేడ్ బాగా ఉపయోగపడుతుంది. గ్రెనేడ్ను ప్రేల్చినపుడు అది చిన్న చిన్న ముక్కలుగా పగిలి, అది పడ్డచోట సుమారు 20 గజాల దూరంలో సర్వము ధ్వంసమౌతుంది. రైఫిల్ గ్రెనేడ్లను రైఫిళ్ళతోగాని లేదా కార్బైన్లతో కానీ ప్రయోగించవచ్చును. కందకాలలోనూ, అడవులలోనూ దాగివున్న శత్రువును నాశనం చేయటానికి శత్రువులను చెల్లాచెదురు చేయటానికి గ్రెనేడ్ బాగా వినియోగపడుతుంది.

మందుగనులు

శత్రువు దరిదాపులోకి చేరకుండా చేయటానికి మందుగనులు వాడడంజరుగుతుంది. ముందుజాగ్రత్తకోసం తీసుకునే చర్యలలో ఇదొకటి. మందుగనులలో ప్రేలుడు పదార్థాలుంటాయి. దీనికి ఒక వత్తి వుంటుంది. ఒత్తిని కదల్చివేసినపుడు గని ప్రేలుతుంది. మందుగనులు రెండు రకాలు- టాంకు విధ్వంసక మందుగనులు, సైనికులను నాశనం చేసేందుకు వినియోగపడే మందుగనులు.

మోర్టారు

మోర్టారన్నది ఒక ఉక్కుగొట్టం. దీనికి అడుగున వన్నటి సూదివుంటుంది. మోర్టారును పైనుంచి వదిలినపుడు ఈ సూది లోనికి గుచ్చుకుపోయి, ఇది ఆకాశంలోకిఎగిరి, సరాసరి శత్రువుపై పడుతుంది. అందుచేత, కొండలపైనగానీ, ఎత్తుటిప్రదేశాలలోకానీ వున్న వారిపై ప్రయోగించటానికి మోర్టార్లు బాగా ఉపయోగపడతాయి- రాకెట్ను ప్రయోగించటానికి వినియోగించే ఆయుధం కూడా ఈ రకానికి చెందినదే- 50 గజాల దూరంలో వున్న టాంకులను, రాకెట్లను ప్రయోగించి ధ్వంసం చేయవచ్చును-

తుపాకి గుండును ప్రేల్చినపుడు తుపాకి గొట్టం వెనక్కు వెళ్లుతుంది- పిస్తోలు, రివాల్వరు వంటి ఆయుధాలలో ఇది స్వల్పం- పెద్ద ఆయుధాలలో ఇది శీఘ్రంగా ఉంటుంది- అందుచేత దీన్ని నివారించడానికి కృషి జరిగింది- ఆ కృషి ఫలితమే రికాయిల్ లెస్ తుపాకి-

పదాతిదళంఉపయోగించే ఆయుధాల గురించి ఇంత వరకు తెలుసుకున్నాము- హోవిట్జరు హెవీ ఫీల్డు ఆర్టిలరీ, టాంకు విధ్వంసక తుపాకులు మొదలయిన భారీ ఆయుధాలున్నాయి- శతఘ్ని దళాలు వీటిని ఉపయోగిస్తాయి- పదాతి దళాలకు ఆర్మర్డు యూనిట్లకు అండగా ఇవి పనిచేస్తాయి- హోవిట్జర్లనే సామాన్యంగా కొండ తుపాకులంటారు- వీటిని ఏ భాగానికి ఆ భాగం విడదీసి మోసుకువెళ్ళడానికి వీలవుతుంది- ఈ దేశంలో కొండ తుపాకిని స్వతంత్రంగా రూపొందించుకొని తయారు చేస్తున్నాము-

కొత్త ఆయుధాన్ని ప్రవేశపెట్టినవెంటనే దాన్ని ప్రతిఘటించ శక్తిగల ఆయుధాన్ని కూడా కనిపెట్టడము జరుగుతుంది- ఈ విధంగా విమానాలు అభివృద్ధిచెందిన కొలదీ విమాన విధ్వంసక ఆయుధాలుకూడా పెంపొందాయి- ఆధునాతన విమానాలు

హైదరాబాద్ ఫీవర్ ఆసుపత్రిలో ఈనెల 27 న గవర్నర్ సతీమణి సంక్షేమ కేంద్రానికి ప్రారంభోత్సవం చేశారు.

అజంజాహి మిల్సులో మరో 7 శాతం షేర్లు

కొనడానికి రాష్ట్రప్రభుత్వ మంత్రిమండలి నిర్ణయం

హైదరాబాదు, ఏప్రిల్ 29

అజంజాహి మిల్సు వరంగల్ లో కొన్ని షేర్లను కొనడానికి రాష్ట్రప్రభుత్వ మంత్రిమండలి నేడు నిర్ణయించింది. ఈ మిల్లులో రాష్ట్రప్రభుత్వానికి ఇప్పుడు 42 శాతం షేర్లు ఉన్నాయి. ప్రభుత్వము ఇప్పుడు మరో 7 శాతం షేర్లను కొనదలచింది. ఈవిధంగా మొత్తం 49 శాతం షేర్లు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి ఉంటాయి. సింగరేణి కాలరీస్ కై రు. 150 లక్షలకుగాను కార్మిక బ్యాంకుకు గ్యారంటీ ఇవ్వడానికి రాష్ట్రప్రభుత్వ మంత్రివర్గం నిర్ణయించింది.

పబ్లిక్ కార్పొరేషన్ల లొసుగులు

పబ్లిక్ ఎకౌంట్స్ కమిటీవారి నివేదిక

హైదరాబాద్, ఏప్రిల్ 29

ఆంధ్రప్రదేశ్ శాసన సభ పబ్లిక్ ఎకౌంట్స్ కమిటి సమగ్ర పరిశీలనానంతరం ప్రభుత్వానికి సమర్పించిన నివేదికలో ప్రభుత్వం పెంచకొల్పిన ప్రతికార్పొరేషన్లోని లొసుగుల్ని బట్టబయలు చేసింది

అయిదులక్షలకు మించని పెట్టుబడులతో ప్రారంభించబడిన చిన్న తరగతి పరిశ్రమల అభివృద్ధికోసం చేయాల్సిన నిధులను 1961 మార్చిలో నెలకొల్పబడిన ఆంధ్రప్రదేశ్ చిన్నతరగతి పరిశ్రమల అభివృద్ధి కార్పొరేషన్ అజమాయిషీలో ప్రభుత్వం నిర్వహిస్తున్న 28 యూనిట్లున్నాయి. 1962-63 ఈ 28 యూనిట్లు 8,22,456 రూపాయల నష్టాన్ని పొందాయి, ఈ యూనిట్ల వారు అందించిన లెక్కలపై ఆధారపడి చార్టర్డు అకౌంటెంట్సు తెలిపుచున్న అభిప్రాయాలు అవమానకరంగా ఉన్నాయని కమిటీవారు తమ నివేదికలో తెలియపర్చారు.

స్టేటు ఫు[illegible] కార్పొరేషన్ వారు 1958[illegible] 10 వేల రూపాయ[illegible] ఇచ్చారు. ఎం[illegible] తిరిగి అప్పు తిర్చ[illegible] యానా చెల్లి[illegible] ప్యాక్టరీ స్వా[illegible] ఒకవాక్ మ[illegible] ఆశ్చర్య మే[illegible] పతర్వాత ఫ్యా[illegible] యల [illegible]కు [illegible] శ్యమైంది. మిగిలివున్నవాటిని[illegible] వే యి రూపాయలు కూడా [illegible] లేదు. నేటివరకూ ఏమేమో సంజాయిషీలైతే తెల్పుతున్నారేగాని, యంత్రసామగ్రి అంతర్ధానమవటానికి కారణమెవరో ఇంతవరకూ తేలలేదు

ఇక మైనింగ్ కార్పొరేషన్ విషయంలో చెండర్లు ఆహ్వానించటంలో ఒక నియమమనేది నిబంధనలనేవి పాటించబడలేదని ముందు ఆలోచన పడి లేకుండా బాలాధనం అనవసరముగా వ్యయమైందని కమిటి స్పష్టం చేసింది.

ఇక ఆంధ్రప్రదేశ్ స్టేట్ రోడ్ ట్రాన్స్పోర్టు కార్పొరేషన్ వ్యవహారాల్ని పరిశీలిస్తే ఎటుచూసినానష్టమే ఎక్కువగా కనిపిస్తున్నదని కమిటినివేదించింది.

1958-59తో 1962-63నుపోలిస్తే కార్పొరేషన్ కిందన్న బస్సులలో అధికశాతం మరమ్మత్తులతో మూలుగుతున్నాయి: ఇకపనిచేస్తున్న బస్సుల విషయం ఆలోచిస్తే అంతకుముందు కంటే పెట్రోలు ఎక్కువ కాగేస్తున్నాయి. వీటి సంగతెలా ఉన్నా రాబడి సక్రమంగా ఉంటే నష్టం పూడుతుందికదా అనుకోటానికి ఆస్కారము లేకుండా ఉంది. 1960-61లో 44 54 లక్షలు ఆదాయమైతే 1962-63లో 28 94 లక్షలకు పడిపోయింది.

--

స్వర్ణసింగ్‌తో భూటాన్ రాజు చర్చలు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 29

భూటాన్ రాజు ఈ వేళ విదేశాంగ మంత్రి సర్దార్ స్వర్ణసింగ్‌తో సమాలోచనలు జరిపారు. ఈ సాయంత్రం ఆయన ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధినికలువాల్సి ఉందిగాని ఈ సమావేశం రేపటికి వాయిదా వేయబడింది

రక్షణమంత్రి వైస్రాయ్ విదేశాంగశాఖ సహాయమంత్రి శ్రీ దినేశ్ సింగ్ సర్వసేనాని జనరల్ చౌధరి కూడా భూటాన్ రాజుకలిశారు.

పోడాయన నెహ్రూ స్మారక ప్రదర్శనాలయాన్ని సందర్శించారు.

+

దేవవ్రత ముఖర్జీ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 29

పార్లమెంటు సభ్యులు, శ్రీ దేవవ్రత ముఖర్జీ పరిపాలనా సంస్కరణల సంఘంలో సభ్యుడుగా శ్రీ డి. ఎస్. పథక్ స్థానంలో నియమితులయారు.

విధ్వంసక అయుధాలకు (యాంటీ యాక్ గన్స్) రాడార్ అమర్చుతున్నారు.

కాంగ్రెసుకు సంయుక్త ప్రతిపక్ష ప్రతిఘటన

రానున్న ఎన్నికల దృష్ట్యా రాష్ట్రంలోని ప్రతిపక్షాల ఏకాభిప్రాయం

హైదరాబాద్, ఏప్రిల్ 29

రాజ్యాంగంలో పేర్కొన్న మేరకు అదర్శ రిపబ్లిక్ స్థాపనకు అనువుగా నిజమైన సంక్షేమప్రభుత్వం సత్వరాభివృద్ధి సాధించగల నిజాయితీపూరకమైన సమర్థ ప్రభుత్వాన్ని రాష్ట్రంలో ఏర్పాటు చేసుకోడానికిగాను ఈసారి జరగే ఎన్నికలలో ప్రతిపక్షాలన్నీ కలసి సంయుక్తంగా అభ్యర్థులని నిలుపాలని నేడు జరిగిన ప్రతిపక్షాల సమావేశంలో ఏకాభిప్రాయం వెల్లడించబడింది

నేడు ఆరు ప్రతిపక్షాలు ఈ సమావేశంలో పాల్గొన్నాయి. శ్రీ తెన్నేటి విశ్వనాథం అధ్యక్షత వహించారు. నేడు జరిగిన ప్రాథమిక చర్చలవల్ల ఈసారి కాంగ్రెసుకు సంయుక్తంగా ప్రతిఘటన కావించడానికి అవకాశాలున్నవని ఆశాభావం కలుగుతున్నట్లు శ్రీవిశ్వనాథం చెప్పారు.

నేడు చర్చలలో పాల్గొన్నపార్టీలు ఇవి: ప్రజాపార్టీ, మితవాదకమ్యూనిస్టు పార్టీ, అతివాద కమ్యూనిస్టుపార్టీ కమ్యూనిస్టు యూనిటి కమిటీ, ప్రజా సోషలిస్టుపార్టీ, సంయుక్త సోషలిస్టు పార్టీ, జనసంఘం, విజయవాడలో కొత్తగాస్థాపించబడిన లైట్ కారత్ పార్టీ, స్వతంత్ర ఎం. ఎల్. ఏ శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య [illegible] స్వతంత్రపార్టీ, రిపబ్లికన్ పార్టీలు హాజరుకాలేదు

(మూడవపేజీ తరువాయి)

మ॥ 12-30 అధికార్ల సరసింగరావు 1-00 రంగవల్లి (హైదరాబాదు నుండి రిలే), 1-30 అం-వా, 1-40 హిం-వా, 1-50 తె-వా, 2-00 సమాచార సమాప్తి.

సెంట్రల్ రైల్వే నోటీసు

బొంబాయి నిజి, కల్యాణ్, పూనా, భూసావల్, ఇటార్సి, ఝాన్సి, అలీగఢ్ కాన్పూర్, సికింద్రాబాద్, కాజీపేట్, జబల్‌పూర్, కట్నీ, నాగపూర్, వార్ధా, ధోండ్ స్టేషన్లలో ప్రయోగాత్మక పద్ధతులలో అమలుపరచి ఆచరణలో వున్నట్టి టూ టయిర్ల లో ప్రయాణమునకు అనుమతి సర్టిఫికెట్ యిచ్చే పొకర్యము కలదని ప్రయాణీకులకు తెల్పనైనది. పరిస్థితులవల్ల తమ స్వాధీనమునకు మించి టికెట్లు కొనలేనట్టి వారికి ప్రయాణమునకై అనుమతి సర్టిఫికెట్లు యిచ్చే అధికారము స్టేషన్లలో టికెట్ కలెక్టర్ల ఇన్ చార్జీకి మరియు గార్డులకు, కండెక్టర్లకు గలదు. ఈ అవకాశాన్ని వినియోగించుకొని ప్రయాణీకులు టికెట్లు లేకుండా ప్రయాణంచేయుట నిలిపివేయగలరని కోరనైనది.

ప్లాట్లు అమ్మకం

హైదరాబాద్ జిల్లా, హైదరాబాద్ ఈస్టు హాఫీస్ గూడ గ్రామం చిన్న మౌలాలిలో సర్వేనెంబర్లు: 5, 6, 8, 9/2, 10/1, (భాగం) ఇండ్ల స్థలములు అమ్మకమునకు గలవు. యూనివర్సిటికి సమీపమున, హైదరాబాద్ రీజనల్ రీసర్చ్ లేబరేటరీస్‌కు ఆనుకొనియున్నవి.

వివరములకు సంప్రదించండి:

శ్రీ వి. బి. పూర్ణచంద్రరావు
C/o న్యూ శాన్ మహల్ లాడ్జి
రూమ్ నెం. 2 హైదరాబాద్-అం.ప్ర.

వేలము ప్రకటన

Re. NO. 2171/4[illegible]/66
D/ 18-4-66

డివిజనల్ అటవీశాఖాధికారి
కార్యాలయం మహబూబాబాద్

ఇందుమూలముగా అందరకు తెలియచేయునది ఏమనగా 1966 సంవత్సరము యొక్క తంగేడుచెక్క, రేలచెక్క మరియు జప్తుచేయబడిన 1965 ప్లాంటేషన్ ప్లాట్లు మరియు ఇతరములు బిట్టులో వుంచబడే ప్రకారం తేది, 30-4-1966 ఉ॥ 11-0 గంటలకు డివిజనల్ అటవీశాఖాధికారి కార్యాలయమందు వేలము చేయబడును. ఇతర వివరములు ఇంగ్లీషు ప్రకటనమందు పొందవచ్చును.

(డి. వెనెందర్ రావు)
డివిజనల్ అటవీశాఖాధికారి
మహబూబాబాద్

నేటి రాత్రి నేటి రాత్రి

Navketan International's
guide
PRINTED & PROCESSED IN NEW YORK



PRODUCED BY
DEV ANAND
DIRECTED BY
VIJAY ANAND
MUSIC BY
S. D. BURMAN
PHOTOGRAPHY BY
FALI MISTRY

అనంతమైన ప్రేక్షకసమూహాలు, ఏకగ్రీవంగా పొగడుచున్నారు!

నవకేతన్ ఇంటర్నేషనల్స్:
గైడ్
(న్యూయార్క్‌లో ప్రింట్లు తయారు చేయబడినవి)

నిర్మాత: దేవానంద్
దర్శకత్వం: విజయానంద్
సంగీతం: ఎస్. డి. బర్మన్

తారాగణం:
దేవానంద్ • వహీదా రెహమాన్ • కిషోర్ సాహు • లీలాచిట్నీస్ • అన్వర్ హుసేన్ • ఉల్లాస్.

ప్యాలెస్-హైదరాబాద్ అజంతా-సికింద్రాబాద్

ప్రతిరోజు 4 ఆటలు: 11-00, 2.30 6-00, 9-30 గం॥

నిరాశపొందక ముందుగా రెండు ఉన్నత తరగతులను రిజర్వు చేసుకొనండి

ప్యాలెస్: ఉ॥ 11-00 నుండి 12-00 గం. వరకు మరియు సా॥ 4-0 నుండి 5-0 గం॥ వరకు.
అజంతా: ఉ॥ 10-00 నుండి 1-00 గం॥ వరకు మరియు సా॥ 4-0 నుండి 6-0 గం. వరకు.

కాంప్లిమెంటరీలు చెల్లవేరవు
---శ్రీ బాలాజీ పిక్చర్స్ రిలీజ్